# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 28 ఏప్రిల్ 2025


## నేడు కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### అర్జీలను మీ కోసం వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చు



**రాయచోటి, ఏప్రిల్ 27 ప్రభాత వార్త**

ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ఈనెల 28న సోమవారం ఉదయం 10.00గం.ల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి తో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా మీకోసం వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని, వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల యొక్క ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు 1100 నెంబర్ను సంప్రదించగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు.

## చిన్నారిని అభినందించిన మంత్రి

**జమ్మలమడుగు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

ఇటీవల 2025లో విడుదలైన నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాలలో సంచలన విజయాన్ని సాధించిన కలికిరి శాంతినికేతన్ సైనిక్ కోచింగ్ సెంటర్ విడుదల చేసిన మార్కులలో కె.అనురాగ్రెడ్డి సాధించిన వంద మార్కులకు గాను 97.5 మార్కులు సాధించడం జరిగింది. మా విద్యార్థి అనురాగ్రెడ్డిని మంత్రి మండిపల్లి రాంప్రసాద్రెడ్డి ఆదివారం ప్రత్యేకంగా సన్మానించారు. కరస్పాండెంట్ ప్రతాప్కుమార్రెడ్డి, ప్రిన్సిపల్ శివకుమార్ను అనురాగ్ తల్లి గీతాల లావణ్య (గీతావాణి స్కూలు కరస్పాండెంట్) మరియు అధ్యాపక బృందం వారిని ప్రత్యేకంగా మంత్రి అభినందించారు.

### కూటమి ప్రభుత్వం రాకతో

## మత్స్యకారుల జీవితాలలో వెలుగులు

**మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో 20, వేలు ఆర్థిక సాయం**

**ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం**

**మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**రాయచోటి, ఏప్రిల్ 27 ప్రభాత వార్త**

కూటమి ప్రభుత్వం రాకతో మత్యకారుల జీవితాలలో వెలుగులు నింపడం జరిగిందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ. 20,000 సాయం విడుదల చేస్తామని చెప్పిన హామీని నెరవేర్చడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ.259 కోట్ల లబ్ధి చేకూరు తోందన్నారు. మత్స్యకారుల సేవలో పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ప్రారంభించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మత్యకారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వేట నిషేధ సమయంలో ఆర్థికసాయం రెట్టింపు చేసి విడుదల చేయడం జరిగింది. దీని వల్ల 1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ. 259 కోట్ల లబ్ధి చేకూరింది. సముద్రంలో వేట నిషేధ సమయంలో మత్స్యకారులు ఇబ్బందులు పడకుండా ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించడం జరిగింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేట విరామ సమయంలో మత్స్యకారులకు ఆర్థిక సాయాన్ని రూ.10,000 నుంచి రూ.20,000కు పెంచి మత్స్యకారుల జీవితాలలో వెలుగులు నింపడం జరిగింది గత పాలకులు ఫిష్ ఆంధ్ర పేరుతో రూ. 300 కోట్లు ఖర్చు పెట్టామన్నారు. కానీ ఒక్క మత్స్యకారుడు కూడా బాగుపడలేదన్నారు2014లో తొలిసారిగా తెలుగుదేశం ప్రభుత్వమే వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు భృతిని ప్రవేశ పెట్టింది 20142019 మధ్య మత్స్యకారుల సంక్షేమం కోసం రూ.788 కోట్లు ఖర్చు పెట్టాము. అంతేకాకుండా వలలు, పడవలు, ఐస్ బాక్సులు అదనంగా ఇవ్వడం జరిగింది రాష్ట్రంలో 68,396 మంది మత్స్యకారులకు నెలనెలా పింఛన్లు అందించడం జరుగుతోంది.. మత్స్యకారులు చేపల వేట సమయంలో మరణిస్తే రూ.10 లక్షలు ఎక్స్గ్రేషియో చెల్లిస్తున్నాము వేటకు వెళ్లే బోట్లకు లీటర్ డీజిల్పై రూ.9 సబ్సిడీ ఇస్తున్నాం చేపల ఎగుమతుల్లో ఏపీ మొదటి స్థానంలో ఉంది రాష్ట్రంలో 555 మత్స్యకార గ్రామాలున్నాయి. చేపల ఎగుమతుల్లో మన రాష్ట్రం ముందువరుసలో ఉంది దేశంలో ఉత్పత్తయ్యే మత్స్యసంపదలో 29 శాతం మన రాష్ట్రం నుంచే ఉంటోంది ఆంధ్రప్రదేశ్ నుంచి 32 శాతం మత్స్యసంపద ఎగుమతులు జరుగుతున్నాయి మత్స ఉత్పత్తుల ద్వారా 16.50 లక్షల మందికి ఉపాధి లభిస్తోంది చేపల పెంపకం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే చేపలు తినాలన్నారు మనుషుల్లో తెలివితేటలు, పిల్లల మెదడు చురుకుగా పనిచేయాలంటే చేపలు తినాలన్నారు.

### ప్రమాదాలకు అడ్డ...

# ఏజీ గార్డెన్ రోడ్డు గడ్డ

**నెలలోపే ఐదు ఆరు యాక్సిడెంట్లు**

**సుమారు 7, 8 మరణాలు**

**హైవే రోడ్డు లో అడ్డంకులు తొలగించాలి**

**అక్కడక్కడ స్పీడ్ బ్రేకర్లు వేయించాలి**

**అప్పుడే ప్రమాదాల నుంచి అరికట్టవచ్చు**



**రాయచోటి ఏప్రిల్ 27 ప్రభాతవార్త**

అన్నమయ్య జిల్లా రాయచోటిలోని ఏజీ గార్డెన్ వద్ద ప్రమాదాలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఏజీ గార్డెన్ లో నివాసం ఉండే ప్రజలు వాపోతున్నారు. బెంగళూరు హైదరాబాద్ నుండి రాయచోటికి సమీపాన హైవేలో ఉండే ఏజీ గార్డెన్ వద్ద ప్రమాదాలు నిత్యం చోటుచేసుకుంటున్నాయి. ప్రాంతంలో ఉండడం వలన అటువైపు నుంచి ఇటువైపు నుంచి వచ్చే బస్సులు సక్రమంగా కానరాకపోవడతో మలుపు వద్ద ఇప్పటికే చాలా ప్రమాదాలు చోటు చేసుకున్నాయని చాలా వరకు మరణాలు సంభవించాయని ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు గానీ మున్సిపాలిటీ గాని రెవెన్యూ గాని పర్యవేక్షించి హైవే రోడ్డులో చర్యలు తీసుకున్నట్లయితే ప్రమాదాల నుంచి కాస్త ఉపశమనం పొందే అవకాశాలు ఉన్నాయని వారు అంటున్నారు. అంతేకాకుండా ఈ మధ్యకాలంలోనే నాలుగైదు యాక్సిడెంట్ జరిగి సుమారు 7. 8 మంది మరణాలు పొందిన సంఘటనలు కూడా ఉన్నాయని వారు వివరించారు. బెంగళూరు నుండి వచ్చే వాహనాలు కేజీ గార్డెన్ వద్దకు వచ్చేసరికి రాయచోటి నుంచి వచ్చే వాహనాలు ఎదురెదురుగా సక్రమంగా కనిపించకపోవడం వల్లనే ఈ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని పేర్కొన్నారు.

**త్వరలోనే రోడ్డు వద్ద చర్యలు తీసుకుంటాం.**

రాయచోటి బెంగళూరు రహదారిలోని రాయచోటికి సమీపానగల ఏజీ గార్డెన్ వద్ద కాస్త రోడ్డు అప్ అండ్ డౌన్ ఎత్తుగా ఉండటం వలన ఎదురెదురుగా వచ్చే వాహనాలకు కాస్త ఇబ్బందికరంగా ఉండడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నట్లు తెలిసింది అయినప్పటికీ తమ సిబ్బందితో వెళ్లి పర్యవేక్షించి తగు చర్యలు తీసుకుంటాం... రాయచోటి తాసిల్దార్ నరసింహా కుమార్.

# వీడిన మిస్టరీ

**స్నేహితులతో కలిసి షికారుకు వెళ్లిన పాపానికి... బ్లాక్మెయిల్ చేసిన అపరిచితుడు...**



**రాజంపేట అర్బన్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త**

స్నేహితులతో కలిసి షికారికి వెళ్లిన పాపానికి విద్యార్థిని ఆత్మహత్యకు దారితీసింది. ప్రేమికులను ,మద్యం తాగే వారిని, నిర్మానుష్య ప్రాంతాల్లో తిరిగే జంటలను, టార్గెట్ చేసి సొమ్ము కాజేయడమే ప్రవృత్తిగా నేరం చేసే ఓ అపరిచితుడు బ్లాక్మెయిలింగ్కు ఓ ఇంజనీరింగ్ విద్యార్థిని బలైంది. తల్లిదండ్రులకు తనపై ఎక్కడ చెడ్డగా చెబుతాడన్న భయంతో ఆ విద్యార్థిని ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకునేందుకు దారితీసింది. రాజంపేట అడిషనల్ ఎస్పీ మనోజ్ రామ్నాథ్ హెగ్డే వివరాలు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రాజంపేట మండలం బోయనపల్లిలోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో అనంతపురం జిల్లా పెద్దపప్పూరు మండలం సి.చిక్కేపల్లి గ్రామానికి చెందిన వన్నూరు అఖిల కంప్యూటర్ సైన్స్ చివరి సంవత్సరం చదువుతోంది. బోయిన్పల్లిలోని లక్ష్మీ లేడీస్ హాస్టల్ ఉంటుంది. శివరాత్రికి ముందు స్నేహితులతో కలిసి కడప రిమ్స్ సమీపంలోని పాలకొండలకు వాటర్ ఫాల్స్ చూసేందుకు వెళ్లారు. ఆ సమయంలో అక్కడ పల్లపోతుల అనిల్ కుమార్ రెడ్డి కంట అఖిల స్నేహితులు పడ్డారు. నిర్మాణుష్య ప్రాంతంలో ఉన్న పాలకొండల వైపు రాకూడదని పక్కనే పోలీసులు ఉన్నారని తాను డిపార్ట్మెంట్ చెందిన వ్యక్తిని బెదిరించాడు. విద్యార్థుల వివరాలన్నీ సేకరించాడు. మీపై పోలీసులకు ఫిర్యాదు చేస్తానని బెదిరించాడు. డబ్బు కోసం బ్లాక్ మెయిల్ చేశాడు. మొబైల్ నెంబర్లు నోట్ చేసుకున్నాడు. భయపడిన అఖిల స్నేహితుల నుంచి 4000 గుంజుకున్నాడు. అంతటి ఆగలేదు. పదేపదే డబ్బులు కోసం డిమాండ్ చేయడం మొదలు పెట్టాడు. లేదంటే మీ తల్లిదండ్రులకు నువ్వు కాలేజీకి వెళ్లకుండా చెడు తిరుగుళ్ళు తిరుగుతున్నావని చెబుదానం టు బ్లాక్ మెయిల్ చేశాడు. అయినా అఖిల ఆమె స్నేహితులు స్పందించలేదు. దీంతో అఖిల తల్లిదండ్రులకు ఫోన్ చేశాడు. డబ్బు కోసం డిమాండ్ చేశాడు. తమ్మి బోయినపల్లి కుర్చీ సెటిల్ చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ విషయం తల్లిదండ్రుల ద్వారా అఖిలకు తెలిసింది. తల్లిదండ్రులు తనను ఏం చేస్తారోనన్న భయంతో అఖిల హాస్టల్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. అఖిల మరణం తర్వాత పోలీసులు విచారణ చేపట్టారు. విచారణలో నిందితుడు అనిల్ కుమార్ రెడ్డి బ్లాక్ మెయిల్ చేసిన విషయం బయటపడింది. పోలీసులు తమదైన శైలిలో విచారణ చేయడంతో బ్లాక్ మెయిల్ చేసిన విషయం అంగీకరించాడు. ఈ మేరకు నిందితున్ని అరెస్టు చేసినట్లు మన్నూరు సిఐ కులాయప్ప తెలిపారు. ముద్దాయిపై గుత్తి పోలీస్ స్టేషన్ లో పోస్కో కేసు, అనంతపురం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో దొంగతనం కేసు, ప్రొద్దుటూరు రూరల్ పోలీస్ స్టేషన్ లో రేప్ అటెంప్ట్ కేసులు నమోదు, ప్రొద్దుటూరు రూరల్ పోలీస్ స్టేషన్ కేసులో నాన్ బేలబుల్ వారెంట్ పెండింగ్లో ఉన్నట్టు తెలిపారు.


## ట్రిపుల్ ఐటీ పిలుస్తుంది

4వ పేజీలో


# బిందు తుంపర సేద్యం!.. రైతన్నకు సిరుల భాగ్యం!!....

**90 శాతం రాయితీతో అన్నదాతలకు బిందు, తుంపర సేద్య పరికరాలు**

**వర్షాభావ స్థితిలో బిందు సేద్యంతో సమర్ధ నీటి యాజమాన్యం**

**జిల్లాలో ఈ ఏడాది 14 వేల హెక్టార్లలో డ్రిప్ పరికరాలు ఏర్పాటు లక్ష్యం**

**రైతన్నల ఆర్థిక పరిపుష్టికి రాష్ట్ర ప్రభుత్వం చేయూత**



సాంప్రదాయ వ్యవసాయ పద్ధతిలో నేలపై నీటిని పారించి సాగు చేయడం వల్ల.. నీటి వృధాతోపాటు కలుపు మొక్కలు పెరగడం, ఎరువులు వృధా కావడం, కూలీల ఖర్చు కలిసి తడిసి మోపెడవుతూ ఉంటాయి. వ్యవసాయంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా రైతులు కూడా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని బిందు తుంపర పద్ధతిలో వ్యవసాయం చేయడం వల్ల తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు సాగు చేసుకోవచ్చు. అంతేకాక ప్రస్తుతం ఉన్న వర్షాభావ పరిస్థితులు, నీటి ఎద్దడి పరిస్థితులలో సాగునీరు సద్వినియోగానికి బిందు సేద్యం ఒక్కటే రైతులకు ఉన్న ప్రత్యామ్నాయ మార్గము. దీన్ని దృష్టిలో ఉంచుకున్న రాష్ట్ర ప్రభుత్వం రైతన్నల సంక్షేమమే రాష్ట్ర అభివృద్ధికి కీలకమని గుర్తించి బిందు తుంపర సేద్యాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తోంది. 2025,26 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో సూక్ష్మ నీటి సాగు పద్ధతులైన బిందు తుంపర సేద్యం అమలు పరచడానికి 14000 హెక్టార్లు లక్ష్యంగా ప్రభుత్వం నిర్దేశించడం జరిగింది. ముఖ్యంగా టమోటా, బొప్పాయి, మామిడి మరియు అన్ని రకాల కూరగాయ పంటలు, అరటి, చామంతి లాంటి పంటలు జిల్లాలో విస్తారంగా సాగు చేస్తారు. సమర్ధ నీటి యాజమాన్యంతో తక్కువ నీటితో రైతు ఇంట సిరులు కురిపించేలా రాయితీతో బిందు తుంపర సేద్య పరికరాలను కూటమి ప్రభుత్వం రైతులకు అందిస్తోంది. ఈ పరికరాలు అవసరం ఉన్న రైతులు రైతు సేవా కేంద్రాలలో బయోమెట్రిక్ విధానంలో... రైతు ఎంచుకున్న కంపెనీకి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చును. అదేవిధంగా గతంలో 2017,18 ఆర్థిక సంవత్సరంలో రాయితీపై సూక్ష్మ నీటిపారుదల పరికరాలు పొంది ఏడు సంవత్సరముల పైబడిన రైతులు కూడా మరలా పూర్తి రాయితీపై మైక్రో ఇరిగేషన్ పరికరాలు పొందవచ్చును. కుటుంబంలో పట్టాదారు కలిగిన ఎడల ప్రతి ఒక్కరికి పూర్తి రాయితీ కల్పించబడును. సులభ పద్ధతిలో వ్యవసాయ చేయడం, తక్కువ ఖర్చు, శ్రమతో ఎక్కువ దిగుబడులు సాధించాలనే లక్ష్యంతో రైతులు ముందుకు వెళ్తున్నారు. తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటల సాగు చేసుకునేందుకు సూక్ష్మ, తుంపర సేద్యం ఎంతో దోహదపడుతుంది. సాగునీటి ఎద్దడి ఉండే మెట్ట ప్రాంతాల్లో తుంపర సేద్యం వైపు రైతులు మొగ్గు చూపుతున్నారు. ముఖ్యంగా మెట్ట ప్రాంతాల్లో తుంపర సేద్యం ద్వారా రైతులు అధిక లాభాలను అర్జించే అవకాశం ఉంది.

### సూక్ష్మ సేద్య పరికరాల రాయితీ వివరాలు:

I. కేటగిరి : ఎస్సీ, ఎస్టీ రైతులు
2. విస్తీర్ణం (ఎకరాలలో) : ఐదు ఎకరాల లోపు విస్తీర్ణం కలవారు.
3. రాయితీ శాతము: 100 శాతం (6శాతం జీఎస్టీ మాత్రమే కట్టవలెను).

II. కేటగిరి : ఇతర మధ్య తరగతి రైతులు
2. విస్తీర్ణం (ఎకరాలలో) : 5 ఎకరాల నుండి 10 ఎకరాల లోపు విస్తీర్ణం కలవారు.
3. రాయితీ శాతము: 90 శాతం.

III. కేటగిరి : తుంపర సేద్యం
2. విస్తీర్ణం (ఎకరాలలో) : అన్ని కేటగిరి రైతులు
3. రాయితీ శాతము: 50 శాతం.

### దరఖాస్తు చేసుకొనుటకు కావలసిన ధృవపత్రాలు

ఆధార్ కార్డు, 1బి అడంగల్, బ్యాంకు పాస్ పుస్తకం, ఎఫ్ఎంబి, ఎస్సీ ఎస్టీ రైతుల కుల ధ్రువీకరణ పత్రం.

### రైతన్నల చూపు... ప్రత్యామ్నాయ పంటల వైపు

ఉద్యానవన కూరగాయ పంటలకు పేరుగాంచిన అన్నమయ్య జిల్లాలో అన్నదాతల చూపు ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించేలా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశాల మేరకు అధికారులు కృషి చేస్తున్నారు. జిల్లాలోని పిటిఎం మండల పరిసర ప్రాంతాలలో రైతులు సుదీర్ఘకాలం నుంచి టమోటా పంటను వాణిజ్య పంటగా అధిక విస్తీర్ణంలో సాగు చేస్తూ వస్తున్నారు. టమోటా పంట సాగునకు పెరిగిన పెట్టుబడులు కూలీల కొరత మార్కెట్లలో ధరల నిలకడలేమిటో రైతులు ఎక్కువగా నష్టపోవడం పరిపాటిగా మారింది. ఎకరా టమోటా సాగునకు రమారమి రూ.2 లక్షల వరకు వ్యయం చేయాల్సి వచ్చేది. మార్కెట్లో కనీసం మద్దతు ధర లభించకపోవడం, పెట్టుబడులు రాక రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చేది. అంతేకాక గోరుచుట్టుపై రోకలి పోటు అన్నట్టు మేఘాలు ముఖం చాటేయడం వర్షాభావ పరిస్థితుల వలన భూగర్భ జలాలు అడుగంటడం క్రమంగా కరువు చాయలు ఏర్పడేవి. రాష్ట్ర ప్రభుత్వం రైతన్నకు చేదోడుగా నిలుస్తూ సూక్ష్మ సాగునీటి పథకం ద్వారా రాయితీతో అందిస్తున్న బిందు తుంపర పరికరాల ద్వారా మేలైన సాగునీటి, ఎరువుల యాజమాన్యం పద్ధతులు పాటించి వర్షాభావ పరిస్థితులను అధిగమించి నాణ్యమైన దిగుబడులు సాధించే అవకాశం ఏర్పడింది. జిల్లా యంత్రాంగం కల్పించిన అవగాహన కార్యక్రమాల ద్వారా ఇప్పుడిప్పుడే రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారిస్తున్నారు. ఈ మేరకు రాయితీతో పొందిన సూక్ష్మ సేద్య పరికరాలతో వాణిజ్య పంటలుగా ఉల్లి, అరటి, చామంతి లాంటి పంటలను పండిస్తున్నారు. మార్కెట్లో ధరల హెచ్చుతగ్గులను గమనిస్తూ అవసరమైనచో శీతల గిడ్డంగులలో నిల్వ ఉంచుకుంటున్నారు. అంతేగాక జాతీయ అంతర్జాతీయ మార్కెట్ల ధరలను అనుసరించి లాభాలు ఆర్జించడానికి కూడా రైతన్నలకు ఆస్కారం ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తుండడంతో రైతన్నలలో ఆనందం వెల్లి విరుస్తోంది.



### సమర్ధ నీటి యాజమాన్యంతో.. అధిక దిగుబడులు



నేను టమోటాకు ప్రత్యామ్నాయ పంటగా బంతిపూల సాగును ఎంచుకున్నాను. మ్యారి గోల్డ్ పూల రకాన్ని సుమారు 1.27 ఎకరాలలో సాగు చేశాను. ప్రభుత్వం రాయితీతో ఇచ్చిన బిందు పరికరాలను వాడుతున్నాను. ఇందుకోసం నా వాటాగా రూ.26,282 చెల్లించాను. ప్రభుత్వం నుంచి రూ.1,47,534లను రాయితీ రూపంలో లబ్ధి పొందాను. నాకు 1.27 ఎకరాలకు సుమారు రూ.1.22 లక్షల పెట్టుబడి ఖర్చుతో 8 మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చింది. గతంలో నీటిపారుదల ద్వారా ఇదే విస్తీర్ణంలో ఐదు మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చేది. బిందు సేద్యం ద్వారా ప్రస్తుతం అధిక దిగుబడి వచ్చింది. పూలను అమ్మగా మొత్తంగా రూ.2.40 లక్షలు వచ్చాయి. ఇందులో పెట్టుబడి ఖర్చులు పోగా రూ.1.18 లక్షల ఆదాయం వచ్చింది. సూక్ష్మ నీటి సాగు అధికారుల సూచనలు సలహాలు పాటించడం, పథకాలను సద్వినియోగం చేసుకోవడం వల్లనే ఈరోజు నేను మంచి దిగుబడులు పొందాను. :

**టి. గిరిధర్ రెడ్డి, మేడికుర్తి గ్రామం, కలికిరి మండలం.**

### అధిక దిగుబడితో... ఆర్థిక స్థిరత్వం



బిందు సేద్యం ద్వారా 3.50 ఎకరాలలో అరటి జి9 టిష్యూ కల్చర్ పంటను సాగు చేశాను. ఇందుకు రూ.3.90 లక్షలు ఖర్చు చేశాను. సూక్ష్మ నీటి సాగు అధికారుల సూచనల మేరకు మేలైన బిందు నీటి సేద్యం, ఎరువు యాజమాన్య పద్ధతులు పాటించి 87.50 మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చింది. పంట దిగుబడి అమ్మగా మొత్తంగా రూ.12.25లక్షలు వచ్చింది, పెట్టుబడి ఖర్చులు పోగా రూ.8.35 లక్షల ఆదాయం వచ్చింది. ప్రభుత్వం రాయితీతో ఇచ్చిన బిందు పరికరాలను సద్వినియోగం చేసుకొని మంచి దిగుబడులు పొంది ఆర్థిక స్థిరత్వాన్ని పొందాను. ఇందుకు అధికారులు, ప్రభుత్వానికి ధన్యవాదాలు.:

**పండేటి మహేష్, సున్నపురాళ్లపల్లి గ్రామం, ఎర్రగుంట కోట, ఓబులవారిపల్లి మండలం.**

### రాయితీతో... రైతన్నకు చేయూత



రాష్ట్ర ప్రభుత్వం సూక్ష్మ సాగునీటి పథకం ద్వారా 90 శాతం రాయితీతో బిందు తుంపర పరికరాలను రైతులకు అందిస్తోంది. తద్వారా రైతన్నల ఆర్థిక పరిపుష్టికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది. జిల్లాలో ఈ ఏడాది 14 వేల హెక్టార్లలో బిందు తుంపర సేద్య పరికరాలు అమర్చడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం. వర్షాభావ ప్రాంతాలలో ఉద్యాన కూరగాయల పంటల సాగులో సమర్ధ సాగునీటి యాజమాన్యానికి ఈ పరికరాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. రైతులకు పంటల పెట్టుబడి తగ్గి నాణ్యమైన ఎరువుల యాజమాన్యంతో పాటు నాణ్యమైన అధిక దిగుబడులు పొందుతున్నారు. అంతేగాక ప్రత్యామ్నాయ పంటల వైపు కూడా రైతులు దృష్టి పెట్టేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించడం జరిగింది.

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

## మాక్ పాలీ సెట్ 2025 నిర్వహణ



రాయచోటి ఏప్రిల్ 27 ప్రభాత వార్త

అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం నాడు మాక్ పాలిసెట్2025 ప్రవేశ పరీక్షను నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ పి. శివ శంకర్ మరియు విశిష్ట అతిథిగా డాక్టర్ కె. తులసి కృష్ణ హాజరయ్యారు . ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణ ,ఏకాగ్రత ,పట్టుదల కనబరిచి కోర్సు మొదటి సంవత్సరము నుండి ప్రణాళికను సిద్ధం చేసుకుని అకడమిక్ అంశాలతో పాటు శాస్త్ర, సాంకేతిక రంగంలో మారుతున్న మార్పులను గమనిస్తూ అన్ని అంశాల యందు మెలకువలను అభివృద్ధి చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తులసి కృష్ణ మాట్లాడుతూ మాక్ ప్రవేశ పరీక్షల ద్వారా విద్యార్థులకు సమయ నిర్వహణ, ఆత్మవిశ్వాసం మరియు తప్పులు గుర్తించడానికి అభిప్రాయపడ్డారు. మాక్ పరీక్షలు విద్యార్థులకు అసలైన పరీక్ష వాతావరణాన్ని అనుభవించే అవకాశం కల్పిస్తాయని, ప్రశ్నల నమూనా, సమయం కేటాయింపు, మరియు తమ సన్నద్ధత స్థాయిని అంచనా వేయడంలో ఇవి ఎంతో ఉపయుక్తం అని వివరించారు. విద్యార్థి తన బలాలు, బలహీనతలు తెలుసుకోవడానికి మాక్ పరీక్షలు మంచి అవకాశాన్ని అందిస్తాయని దీనివల్ల ఎక్కడ తక్కువగా ప్రాక్టీస్ చేయాలో , ఏ అంశం పట్ల మరింత శ్రద్ధ చూపించాలో స్పష్టంగా తెలుసుకోగలుగుతామని వివరించారు. శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి పరిసర ప్రాంతాలైన లక్కిరెడ్డిపల్లె, రామాపురం, సంబేపల్లి, చిన్నమండెం ,సుండుపల్లి ,మరియు గాలివీడు ప్రాంతాల నుండి ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని, నిర్వహించిన మాక్ పాలీ సెట్ ప్రవేశ పరీక్షకు 384 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా మాక్ పాలీ సెట్ కు హాజరైన విద్యార్థిని విద్యార్థులకు పాలిటెక్నిక్ విద్యపై అవగాహన కల్పిస్తూ శాస్త్ర, సాంకేతిక రంగం భవిష్యత్తును తెలియజేశారు. పాలిటెక్నిక్ కోర్సు ఎంచుకున్న, విద్యార్థులకు అపార ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో పాలిటెక్నిక్ నందు కంప్యూటర్ సైన్స్,ఎలక్ట్రానిక్స్ , ఎలక్ట్రికల్ ,మెకానికల్ మరియు సివిల్ విభాగాల కోర్సులు అందుబాటులో ఉన్నాయని, పాలీసెట్ ప్రవేశ పరీక్ష యందు అర్హత పొందిన ప్రతి విద్యార్థికి కళాశాల ఫీజు ప్రభుత్వమే భరిస్తుందని, అకడమిక్ మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ యందు ప్రతిభ కనబరిచిన ప్రతి విద్యార్థికి ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నామని వివరించారు. ఈ కళాశాలలో డిజిటల్ లైబ్రరీ, అర్థమెటిక్ ,రీజనింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు ఈ సెట్ కు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలియజేశారు. మొబైల్ వినియోగం మరియు సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ క్రమశిక్షణ, పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని సాధించి ఉన్నత స్థానాలను అధిరోహించాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు .ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాలిటెక్నిక్ అడ్మిషన్ మరియు కోర్సు తదితర అంశాలపై వివిధ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. మాక్ పాలీసెట్ నందు ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ఆకర్షణీయమైన బహుమతులను మరియు జ్ఞాపికలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 139వ మే డే జయప్రదం చేయాలి



వేంపల్లె :ఏప్రిల్. 27(ప్రభాత వార్త)

139వ కార్మిక దినోత్సవం మేడే ని జయప్రదం చేయాలని ఏపి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బల్లారపు రామాంజనేయులు పిలుపు నిచ్చారు. ఆదివారం స్థానిక ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులను బానిసలు చేసే చట్టాలను చేస్తున్న ఎన్డీఏ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేసేందుకు సిద్ధం కావాలన్నారు. మే 1న జరిగే 139వ మే డే కార్యక్రమంలో కార్మికులందరూ భాగస్వామ్యం కావాలని, తమ ఐక్యతను పాలక పక్షాలకు తెలిసేలా కదిలి రావాలని పిలుపునిచ్చారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం కార్పొరేటర్లకు అనుకూలంగా నల్ల చట్టాలను రూపొందించి, వారి కార్ఖానాల్లో కార్మికులను బానిసలు చేసే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు విమర్శించారు. కార్మికులు పోరాడి తమ ప్రాణాలను సైతం అర్పించి సాధించుకున్న అనేక చట్టాలను, నాలుగు చట్టాలుగా కుదించిందని, ఆ చట్టాల వల్ల కార్మికుల పని గంటలు పెరిగి.. ఇంతవరకు సాధించుకున్న ఎనిమిది గంటల పని, కనీస వేతన చట్టాలు కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిరంకుశ ప్రభుత్వ విధానాలను ప్రతి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు వ్యతిరేకించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా బాలాజీ, దస్తగిరి, బుజ్జి, బాబు, పెయింటర్ బాబు, కిట్టయ్య, ఆదినారాయణ, బాబా, మాధవరెడ్డి, రవి, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## చికెన్ కొనలేం..తినలేం-కొండెక్కిన చికన్ ధరలు

### బాయిలర్ కిలో రూ.200 - నాటుకోడి రూ.450

### ఆందోళనలో సామాన్య ప్రజలు

మదనపల్లె, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :

చికన్ ధరలు ఆకాశానంటుతున్నాయి. సామాన్యులకు చికన్ అందుబాటులో లేకుండా పోతోంది. కొనలేం తినలేమంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా బాయిలర్ చికన్ కిలో రూ.200లు ధర ఉండగా, నాటుకోడి చికన్ రూ.450లు ధర పలుకుతోంది. సాధారణంగా వేసవిలో చికన్ ధరలు తగ్గుముకం పడుతాయి. అలాంటిది ధరలు ఒక్కసారిగా పెరగడంతో సామాన్యులకు చికన్ బంగారులా ఉంటొంది. చికన్‌లో కూడా నాలుగు రకాల మాంసం ఉండడంతో చికన్ సెంటర్లలో వివిధ రకాల ధరల పట్టికను ఏర్పాటు చేశారు. స్కిన్‌లెస్ చికన్, బాయిలర్, బోన్‌లెస్, గిరిరాజా లాంటి చికన్‌లు ఉన్నాయి. వీటితో పాటు నాలుకోడి చికన్ కూడా డిమాండ్ ఉండడంతో ధరలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. కోళ్ళు ఉత్పత్తి తక్కువుగా ఉండడం వల్లే ధరలు పెరిగాయంటూ వ్యాపారులు చెబుతున్నారు. వేసవిలో కోళ్ళ పరిశ్రమలో ఎండల తాకిడికి కోళ్ళు తూకం తగ్గడం, ఉత్పత్తి ఘననీయంగా పడిపోవడం వల్లే ధరలు ఆకాశానంటుతున్నాయి. సాదారణంగా మాంసాహారాలు చికెన్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తారు. ఇక పొట్టేళ్ళు, మేకపోతుల మాంసం కూడా అధిక ధరలకే విక్రయిస్తున్నారు. కిలో మాంసం రూ.8000వరకు విక్రయిస్తున్నారు. ఆదివారం రోజు మాంసం క్రయవిక్రయాలు పట్టణాల్లో జోరుగా జరుగుతాయి. ధరల నియంత్రణకు అధికారులు చర్యలు తీసుకోవాలంటూ పలువురు కోరుతున్నారు. కోడిగుడ్డుల ధరలు కూడా అధికంగానే ఉంటున్నాయి. కోడిగుడ్డు ధర రూ.6.50పైసలకు విక్రయిస్తున్నారు. చేపలు ధరలు కూడా ఎక్కువుగానే ఉంటున్నాయి. మదనపల్లె డివిజన్ పరిసర ప్రాంతాల్లో చాపలు పెంపకం తక్కువుగా ఉండడం వల్ల ధరలు పెరిగాయంటూ వ్యాపారస్తులు చెబుతున్నారు. నెల్లూరు, చెన్నైలకు చెందిన సముద్రపు చాపలు ఇక్కడికి తీసుకొచ్చి వ్యాపారస్తులు విక్రయిస్తుంటారు. కొరమీన కిలో రూ.1000నుంచి 900ల వరకు విక్రయిస్తారు. వీటిని కొనుగోలు చేసేందుకు కూడా సామాన్యులు బెబ్బెలు చెందుతున్నారు. ఇక రొయ్యలు ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో లేకుండాపోతున్నాయి. పట్టణంలో మాంసపు విక్రయదారులకు మున్సిపల్ అధికారులు తనిఖీలు నిర్వహించి ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. మాంసపు ధరలు ఎక్కువుగా ఉండడం వల్ల ప్రజలు కూరగాయలు, ఆకుకూరలపై దృష్టి మళ్ళిస్తున్నారు. కూరగాయల ధరలు తక్కువుగా ఉండడం వల్ల ప్రతి ఒక్కరూ వీటిపైనే మక్కువ చూపుతున్నారు.

# ఆరోపణలు అవాస్తవం

మోసం చేశారంటూ తప్పుడు ప్రచారం

విచారణకు రాకుండా తెరవెనుక మంతనాలు

జయచంద్రే మోసగాడు...

మునేంద్ర, మౌలాల ఆరోపణలు

పీలేరు, ఏప్రిల్ 27 ప్రభాతవార్తః

ఇప్పటికే రాష్ట్రంలో అనేక రకాల రూపాలలో స్వాముల వేషం ధరించి అనేక రకాల మోసాలను చేస్తూ కొంతమంది జీవనం సాగిస్తున్నారు. అందులోను ఇప్పటి వరకు దొరికిన పోలీసుల కేసులలో కూడా బురిడీబాబాల జీవిత కథలు ప్రతిరోజు ప్రసార మాద్యమాలలో చూస్తుండటం పరిపాటి అయ్యింది. అందులో భాగంగా పీలేరు పట్టణంలోని కోటపల్లెలో ఈమద్య కాలంలో స్వామిజీ అవతారం ఎత్తి జయచంద్రస్వామిగా ముద్ర వేసుకుని అధికారులు కొంతమందిపై తప్పుడు ఫిర్యాదులు చేస్తూ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని అందులో బాగంగానే గత రెండు రోజులు క్రితం జయచంద్ర మునేంద్ర, మౌలాలిపై ఉన్నతాదికారులకు తప్పుడు ఫిర్యాదులు చేసి తమకు పరువు నష్టం కలిగించడంతో త్వరలోనే జయచంద్ర లెక్కలు తేల్చేందుకు సంసిద్ధం అవుతున్నామని ఫిర్యాదు దారుడు మునేంద్ర తెలిపారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ గతంలో చోటాసాబ్ అనే రాజకీయ నాయకుడితో లావాదేవీలు కారణంగా జయచంద్ర నేను కలిసి రూ.19లక్షలకు భూమి కొనుగోలు చేశామని అయితే చోటుసాబ్ మరణించడంతో తమకు అప్పగించిన స్థలం గుర్తులు తెలియకపోవడంతో ఆయన కుమారుడు మౌలాను అడుగగా తండ్రి చేసిన లావాదేవీలపై తమకు తెలియదని అయితే తమ తండ్రికి చెడ్డపేరు రాకుండా మీరు తీసుకున్న భూమిని తతిరిగి అప్పజెప్పేందుకు కొంత సమయం కావాలని అడుగడంతో గత ఆరు నెలల క్రితమే తమకు భూమి అప్పజెప్పారని ఈభూమితో పాటు మరికొంతమంది వద్ద స్వామి అవతారమెత్తిన జయచంద్ర తమ సొంత ఖర్చులకు నిదులు కూడా వసూలు చేసి పలువురిని మభ్యపెడుతున్నారని భక్తుల వద్ద అక్రమ విరాళాలు సేకరిస్తూ భగవంతునికి సైతం టోపీ పెట్టడం ఎంతవరకు సమంజసం అని మునేంద్ర ఆరోపించారు. అయితే తాము తతీసుకున్న సమయంలో చోటుసాబ్ వద్ద డీకేటీ భూమిగా గుర్తించి కొనుగోలు చేశామని మాకు తెలియకుండా కొంతమంది ప్రేరేపించడంతో తప్పుడు ఫిర్యాదులు జయచంద్ర చేస్తుండటం గుర్తించి అసలు విషయాన్ని బయటపెట్టేందుకే విలేకరుల సమావేశం ఏర్పాటుచేయడం జరిగిందని మునేంద్ర తెలియజేశారు.

**- మౌలా తప్పేమి లేదు... మునేంద్ర...**

తండ్రి చోటుసాబ్ చేసిన వ్యాపారాలలో ఆయన కుమారుడు మౌలాకు ఎటువంటి సంబంధం లేదని తండ్రిచేసిన వ్యాపారాలలో సైతం న్యాయం చేసేందుకు ఆయన ముందుకు వచ్చారని డీకేటీ భూమి వద్దను కుని రిజిస్టర్ భూమి కావాలని జయచంద్ర కుట్ర పన్నారని ఆయనపై ఇంతకముందే నేను కూడాపోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని అయినా పోలీసు స్టేషన్‌కు రాకుండా స్వామిజీ అనే జయచంద్ర విచారణకు రాకుండా తప్పించుకు తిరుగుచున్నారని ఇప్పటికైనా ఆయనకు న్యాయం జరగాలంటే పోలీసు స్టేషన్‌లేదా రెవెన్యూ కార్యాలయంకైనా పెద్ద మనుషుల సమక్షానికైనా వస్తే ఆయనకు నిజంగా జరిగిన మోసం గుర్తించి న్యాయం చేసేందుకు మౌలా మునేంద్రలు సిద్దంగా ఉన్నారని తెలియజేశారు.

**మౌలాకు భూవివాదంలో సంబంధం లేదు: సీఐ యుగంధర్:**

జయచంద్ర స్వామి ఇచ్చిన ఫిర్యాదుకు మౌలాకు ఎటువంటి సంబంధం లేదని తమ విచారణలో తేలిందని అసలు విషయాన్ని విచారించి అన్యాయం జరిగిన వారికి న్యాయం జరిగేందుకు కేసు విచారిస్తున్నామని సీఐ యుగంధర్ తెలిపారు.

# అలరించిన శ్రీ చౌడేశ్వరి వైభవం నాటక ప్రదర్శన

ప్రొద్దుటూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

జగజ్జనని శ్రీ చౌడేశ్వరి మాత శక్తి రూపాన్ని అందరికీ అర్థమయ్యేలా ప్రదర్శించడమే శ్రీ చౌడేశ్వరి వైభవం నాటక ముఖ్య ఉద్దేశం అని తొగటవీర క్షత్రియకుల గురువు శ్రీశ్రీశ్రీ దివ్య జ్ఞానానంద గిరి స్వామి తెలిపారు. ఆదివారం స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో ప్రొద్దుటూరు శ్రీ చౌడేశ్వరి ఆర్ట్స్ అసోసియేషన్ పదవ వార్షికోత్సవ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు జానపద కళారత్న కంభం పాములేటి దర్శకత్వ పర్యవేక్షణలో శ్రీ చౌడేశ్వరి వైభవం పద్య నాటకాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు శ్రీశ్రీశ్రీ దివ్య జ్ఞానానంద గిరి స్వామి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ చౌడేశ్వరి మాత శక్తిని పూర్తిగా ఆస్వాదించడానికి అనుకరించడానికి ఈ పద్య నాటకం ఉపయోగపడుతుందన్నారు. గుడిలో పూజలు చేయడంతో పాటు చౌడేశ్వరి మాత శక్తిని ఆస్వాదించవలసి ఉంటుందన్నారు అలాగే ఈ చౌడేశ్వరి వైభవం నాటకం కూడా అలాంటి ఉద్దేశాన్ని తెలుపుతుందన్నారు. ఇంతవరకు శ్రీ చౌడేశ్వరి మాత నాటకాన్ని ప్రదర్శించిన దాఖలాలు లేవన్నారు మొట్టమొదటిసారిగా కంభం పాములేటి ప్రయత్నించడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ ఈ నాటకాన్ని వీక్షించి అమ్మవారి చరిత్రను ఆమె శక్తిని ఆస్వాదించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం శ్రీచౌడేశ్వరి వైభవముపద్య నాటకం 30 మంది కళాకారులతో హైదరాబాదు నంద్యాల వారి అత్యద్భుతమైన సినిమా సీనరీ లైటింగ్ సౌండ్ సిస్టమ్ తో, నాటక రచన దివంగత పల్లేటి లక్ష్మీ



కులశేఖర్, సంగీతం ఎడవల్లి కృష్ణమూర్తి, నాటక పర్యవేక్షణ పట్టుపోగుల వెంకటేశ్వర్లు దర్శకత్వం జానపద కళారత్న కంభం పామిలేటి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో తొగట వీర క్షత్రియ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు జిల్లా అధ్యక్షులు బండారు సూర్యనారాయణ కుల పెద్దలు బండారు రఘురామయ్య పల్లా శేషయ్య రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు లలిత దేవాంగ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాగా నాగలక్ష్మి నరసింహారావు మరియు కుల బాంధవులు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# లాభ..నష్టాల ఊబిలో కొట్టుమిట్టాడుతున్న వ్యవసాయం

రైతుకు ఓ కంట...ఆనందం..ఓ కంట...కన్నీరు... పట్టుగూళ్ళ ధరలు ఎగబాకుడు...టమోటా ధరలు దిగజారుడు...



పట్టుగూళ్ళు



టమోటా

మదనపల్లె, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :

ప్రతి ఏడాది రైతుకు పంటల విషయంలో ఏ పంటకు ధరలు అధికంగా ఉంటాయో, ఏ పంట కన్నీరు పెట్టిస్తుందో అని సతమతమవుతారు. ఈ ఏడాది ఇప్పటికి రైతుకు ధరలు పెరుగుతుంటే...టమోటా ధరలు తగ్గుతున్నాయి. దీంతో రైతులు ఏ పంట వేస్తే బాగుంటుందోనన్న ఆలోచనలో పడ్డారు. దీనికి తోడు వర్షాలు పడుతున్నా చివరకు వేరుశెనగ పంటను వేసి పంట చేతికందే సమయానికి వరుణుడు ఎలా కరుణిస్తాడో అర్థం కాక రైతన్నలు ఆలోచనలతో సతమతమవుతున్నారు. అరకొరకగా సాగు చేసిన (మల్బరీ)పట్టుగూళ్ళకు ధరలు ఆకాశానంటుతుంటే, విస్తారంగా సాగు చేసిన టమోటాకు ధరలు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఒక్కసారిగాపట్టుగూళ్ళకు ధరలు ఊహించని విధంగా పెరుగుతున్నాయి. పడమటి ప్రాంతాల్లో టమోటా కన్నా మల్బరీసాగును అరకొరకగానే రైతులు సాగు చేశారు. ఇక విస్తారంగా సాగు చేసిన టమోటాకు గత కొన్నాళ్ళుగా ధరలు లేక రైతులు లక్షలాది రుపాయలు నష్టపోయారు. నీరుగట్టువారిపల్లెలోని టమోటా మార్కెట్‌యార్డులో 30కేజీల బాక్స్ మొదటిరకం రూ.100లు పలికాయి. వేలాది రుపాయలు అప్పులు చేసి సాగుచేసిన టమోటాకు ధరలు లేకపోవడంతో ఎక్కువ శాతం నష్టాలు పాలవుతున్నారు. జిల్లాలో ఎక్కడా లేని విధంగా పడమటి ప్రాంతాల్లో టమోటాను జీవనాధారపంటగా సాగు చేస్తారు. వేరుశెనగ తరువాత టమోటా సాగుకే అధిక ప్రాధాన్యత ఇస్తారు. ప్రతిరైతు వ్యవసాయ బోర్ల కింద ఏడాది పొడవునా టమోటా సాగు చేయడం ఇక్కడ ఆనవాయితీ. ఖరీఫ్‌లో టమోటాకుగిట్టుబాటు ధర వచ్చినా రబీలో ధరలు లేకపోవడం వల్ల పడమటి రైతాంగం అంతా అప్పుల ఊబిలో కూరుకుపోయింది. రాష్ట్రంలోనే టమోటా సాగుకు మదనపల్లె డివిజన్ పేరుపొందింది. ఇక్కడ నుంచి టమోటాలు తమిళనాడు, కర్నాటక, ఒడిస్సా, మహారాష్ట్ర, ఢిల్లీ, రాష్ట్రాలతో పాటు పలు పట్టణ ప్రాంతాలకు ఎగుమతి చేస్తారు. ఎగుమతి ప్రాంతాల్లో టమోటాకు డిమాండ్ లేకపోవడం వల్లే ధరలు పెరగలేదని వా వ్యాపారస్తులు చెబుతున్నారు. ఇక మల్బరీ సాగు తక్కువ చేయడం, సిల్క్ ధరలు ఉండడం వల్ల పట్టుగూళ్ళకు ఊహించని విధంగా ధరలు పెరగడం జరిగింది. పట్టుగూళ్ళ మార్కెట్ కూడా రాష్ట్రంలోనే మదనపల్లెలో పెద్ద మార్కెట్‌గా ఉంది. ఏది ఏమైనప్పటికి రైతులు ఏ పంట వేస్తే ధర అధికంగా వస్తుందో అన్న ఆలోచనలో పడ్డారు.

# సియాచిన్‌లో తొలి మహిళా ఆఫీసర్

మిలిటరీలో చేరాలనుకోవడమే ఓ సాహసమనుకుంటే.. ప్రపంచంలోనే అతి ఎత్తైన యుద్ధక్షేత్రం సియాచిన్‌లో విధులు నిర్వర్తించాలనుకోవడం ప్రాణాలను ఫణంగా పెట్టడమే! ఏ కాలమైనా-50 డిగ్రీల ఉష్ణోగ్రత, మంచు దుప్పటి కప్పుకొన్న కొండలు, ప్రమాదకరంగా విరిగిపడే కొండ చరియలు, శత్రుమూకలు ఎప్పుడు.. ఎటు నుంచి దాడి చేస్తాయో తెలియని పరిస్థితులు.. చేస్తే ఇలాంటి చోటే ఉద్యోగం చేయాలనుకుంది కెప్టెన్ సుప్రీత సిటీ. దేశ సేవకే తన జీవితాన్ని అంకితమివ్వాలని మూడేళ్ల క్రితం ఇండియన్ ఆర్మీలో చేరిన ఆమె. ఇటీవలే తన కలను నెరవేర్చుకుంది. ఆర్మీ ఎయిరడ్ డిఫెన్స్ దళం' నుంచి సియాచిన్ గ్లేసియర్‌లో విధులు నిర్వర్తించే అవకాశం దక్కించుకున్న చరిత్ర సృష్టించింది. సుప్రీతది మైసూరు. బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో డిగ్రీ పూర్తిచేసిన ఆమె.. అక్కడి జెఎస్ఎస్ లా కాలేజీలో న్యాయవిద్యను అభ్యసించింది. చిన్నతనం నుంచి ఆమెకు దేశభక్తి ఎక్కువ. దీనికి తోడు ఆమె కుటుంబంలో చాలామంది ప్రభుత్వోద్యోగాల్లో స్థిరపడిన వారే! ఇదే తనను దేశసేవ వైపు వచ్చేలా ప్రేరేపించిందంటోందామె.

**ఎన్‌సిసిలో చేరి...** నాది ప్రభుత్వోద్యోగ నేపథ్యం ఉన్న కుటుంబం. నాన్న తిరుమలేశ్. సబ్ స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. అమ్మ నిర్మల గృహిణి. మా తాతముత్తాతలూ ప్రజా సేవ చేసిన వారే. ఇలా వీళ్లను చూస్తూ పెరిగిన నేనూ.. పబ్లిక్ సర్వీస్‌లోకి రావాలను కున్నా. పైగా నాకు చిన్నతనం నుంచి దేశ సేవ చేయడమంటే ఇష్టం. ఈ మక్కువతోనే స్కూల్లో ఉన్నప్పుడే ఎన్‌సిసిలో చేరాను. ఎన్‌సిసి ఎయిర్ వింగ్-సి' సర్టిఫికెట్ కూడా పొందాను. ఎన్‌సిసి క్యాడెట్‌గా పలుమార్లు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో 'కర్ణాటక-గోవా' దళానికి నాయకత్వం వహించా. 2016లో ఆలిండియా వాయు సైనిక్ క్యాంపునకూ ప్రాతినిథ్యం వహించా..' అంటోన్న సుప్రీతకు ఆటలన్నా భలే ఇష్టమట! ఈ క్రమంలోనే స్కూల్లో ఉన్నప్పుడే పలు క్రీడల్లో పాల్గొని సతా చాటిందామె.

**కఠోర శిక్షణతో రాటుదేలి..!** దేశ సేవ చేయాలన్న మక్కువతో 2021లో ఇండియన్ ఆర్మీలో చేరిన సుప్రీత.. లెఫ్టినెంట్‌గా తొలిబాధ్యతలందుకుంది. అయితే అంతకంటే ముందు చెన్నైలోని ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీలో కఠోర శిక్షణ తీసుకుందామె. రక్షణ రంగంలోకి వచ్చాకా ఆమె దృష్టంతా సియాచిన్ యుద్ధక్షేత్రం పైనే ఉండేది. అందుకే ఎప్పటికైనా ఇక్కడ విధులు నిర్వర్తించాలని లక్ష్యంగా పెట్టుకున్న సుప్రీత.. ఇక్కడి ప్రతికూల పరిస్థితుల్ని తట్టుకునేలా తన శిక్షణను కొనసాగించింది. ఇలా ఆమె ధైర్యసాహసాలు, సంకల్పానికి తగినట్లే అనంత్‌నాగ్, జబల్‌పూర్, లేహ్.. వంటి వ్యూహాత్మక ప్రదేశాల్లో శిక్షణ నిమిత్తం ఆమెను పంపించారు. ఆర్మీ అధికారులు, ఓ వైపు వాళ్ల అంచనాల్ని నిజం చేస్తూనే.. మరోవైపు విధుల్లో తెగువను ప్రదర్శించేదామె. ఇదే ఆమెను సియాచిన్ యుద్ధక్షేత్రంలో ఆఫీసర్ నియమించేలా చేసింది. తద్వారా 'ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ దళం' నుంచి సియాచిన్ గ్లేసియర్‌లో విధులు నిర్వర్తించే అవకాశం దక్కించుకున్న తొలి మహిళా ఆఫీసర్‌గా చరిత్ర సృష్టించింది సుప్రీత. ప్రపంచంలోనే అతి ఎత్తైన యుద్ధక్షేత్రంగా పిలిచే ఈ ప్రదేశంలో అత్యంత ప్రతికూల వాతావరణ పరిస్థితులుంటాయి. వీటికి తోడు శత్రు దాడులూ ఎక్కువే! ఇలాంటి ప్రదేశంలో పనిచేసినప్పడే మన సత్తా ఏంటో తెలుస్తుందంటోంది డేరింగ్ ఆఫీసర్. ఇక గతంలో ఆర్మీలోని 'ఫైర్ అండ్ ఫ్యూరీ' దళానికి చెందిన కెప్టెన్ శివ ఛౌహాన్.. ఆ దళం నుంచి సియాచిన్ గ్లేసియర్‌లో విధులు నిర్వర్తించే అవకాశం అందుకున్న తొలి మహిళా ఆఫీసర్‌గా నిలిచింది.

**తొలి జంటగా ఘనత...** సుప్రీత భర్త జెర్రీ బ్లెయిజ్ ఇండియన్ ఆర్మీలో మేజర్‌గా పనిచేస్తున్నారు. అయితే ఈ ఏడాది రిపబ్లిక్ డే సందర్భంగా కర్తవ్య పథ్‌లో నిర్వహించిన కవాతులో వేర్వేరు బృందాల్లో సభ్యులుగా ఈ భార్యాభర్తలిద్దరూ పాల్గొన్నారు. తద్వారా ఈ ఘనత సాధించిన తొలి ఆర్మీ కపుల్‌గా నిలిచారు. గతేడాది జూన్‌లో వివహం చేసుకున్న వీరిద్దరూ గతంలో ఎన్‌సిసికానయడెట్లుగానూ కర్తవ్య పథ్ కవాతులో పాల్గొ న్నారు. ఉద్యోగ రీత్యా వేర్వేరు ప్రదేశాల్లో విధులు నిర్వర్తిస్తోన్న మేము రిపబ్లిక్ పరేడ్‌లో భాగంగా కలిసి సాధన చేశాం.. మేమిద్దరం జీవితంలోనే కాదు..

## రైతులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోం



జమ్మలమడుగు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:

మండలంలోని దిగువ కలవటాల కొండ పాపాయిపల్లె గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న సెల్ సోలార్ కంపెనీ స్థానిక రైతుల గుండె కోతకు తెర లేపిందని ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి ఆరోపించారు. ఎన్నో ఏళ్లుగా భూముల సాగులో ఉన్న రైతుల నుంచి సోలార్ కంపెనీ వారు భూములను లాక్కొని రైతులకు ఎలాంటి నష్టపరిహారం కల్పించకుండా దౌర్జన్యాలకు పాల్పడుతోందని దిగువ కలవటాల గ్రామంలో ఏర్పాటు చేస్తున్న సెల్ సోలార్ కంపెనీ యాజమాన్యంపై ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి నిప్పులు చెరిగారు. సెల్ సోలార్ కంపెనీ భూ ఆక్రమణలను అడ్డుకున్న స్థానిక రైతు మధుసూదన్‌రెడ్డిని అన్యాయంగా అక్రమ కేసుల్లో నిర్బంధించి జైలుకు పంపారని ఆరోపించారు. అన్యాయంగా రైతులపై కేసులు మోపితే రైతులు ప్రశ్నించేందుకు భయపడి ముందుకురారని బెదిరింపుల ధోరణిలో కూటమి ప్రభుత్వం కొనసాగుతోందని ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి చంద్రబాబు ప్రభుత్వాన్ని నిలదీశారు. ఇది ఇలాగే కొనసాగితే అన్యాయానికి పాల్పడుతున్న రెవెన్యూ అధికారులపై రైతుల తరపున కేసులు వేయాల్సి వస్తుందని అధికారిక యంత్రాంగాన్ని హెచ్చరిస్తూ రైతులతో కలెక్టరు కార్యాలయం ముందు ధర్నా చేపడుతామని ఎమ్మెల్సీ తెలిపారు.

ప్రొద్దుటూరు 4

పర్యావరణ పరిరక్షణ కోసం అహర్నిశలు పరితపించిన స్పందన సుబ్బరామిరెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 27,: ప్రభాతవార్త :

పర్యావరణ పరిరక్షణ కోసం స్పందన సుబ్బరామిరెడ్డి విశేష కృషి చేశారని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని అరబిందో ఇంటిగ్రల్ స్కూల్ నందు స్పందన సుబ్బరామిరెడ్డి సంతాప సభను ప్రొద్దుటూరు స్వచ్ఛంద సేవా సంస్థల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ చాపాడు మండలం నక్కలదిన్నె గ్రామంలో జన్మించిన శెట్టిపల్లె సుబ్బరామిరెడ్డి డిగ్రీ పూర్తి చేసిన అనంతరం ప్రొద్దుటూరు కు మారి స్పందన స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటు చేసి సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి స్పందన సుబ్బరామిరెడ్డి గా ప్రసిద్ధి చెందారని వివరించారు. ముఖ్యంగా మైదుకూరు రోడ్డు, తదితర ప్రాంతాల్లో ఆయన ఎన్నో చెట్లను నాటి వాటిని సంరక్షించి ప్రయాణీకులకు, బాటసారులకు ఎండ నుంచి ఉపశమనం కల్పించారని గుర్తు చేశారు. అనంతరం మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి మాట్లాడుతూ స్పందన సుబ్బరామిరెడ్డి తనకు బంధువని సేవా కార్యక్రమాల నిర్వహణలో ఆయన ఎంతో గొప్ప ఖ్యాతి గడించారని వివరించారు. ప్రొద్దుటూరు పేరును స్వచ్ఛంద సేవా కార్యక్రమాల ద్వారా తెలుగు రాష్ట్రాల్లో వినిపించేలా చేశారని తెలిపారు. పాల్గొన్న వక్తలు ఆయన చేసిన సేవా కార్యక్రమాలను, ఆయనతో అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యురాలు ప్రమీల రంగారెడ్డి, జేవివి సభ్యురాలు ఉషా, ప్రొద్దుటూరు స్వచ్ఛంద సేవా సంస్థల ఐక్య వేదిక అధ్యక్షుడు డాక్టర్ నాగదస్తగిరిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సి.వి.సురేష్, మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, సాధు గోపాలకృష్ణ, జయ చంద్రారెడ్డి, నరాల రామారెడ్డి, వైద్యులు వై.వి. రామమునిరెడ్డి, సోమా లక్ష్మినారాయణ, వై.వి. స్వరూప్ కుమార్ రెడ్డి, అడ్వకేట్ ఇ.వి. సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్ కమాల్ బాష, త్రివిక్రమ్ రెడ్డి, రోటరీ ప్రొద్దుటూరు ప్రెసిడెంట్ బాల సూర్యారావు, అరబిందో కరస్పాండెంట్ కాశీప్రసాద్ రెడ్డి, వక్ఫ్ బోర్డు రాష్ట్ర గౌరవ సభ్యులు బేపారి జాకీర్ అహ్మద్, స్పందన అధ్యక్షుడు రాంప్రసాద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గజ్జల వెంకటేశ్వర రెడ్డి, వంకదారి వీరభద్రయ్య, స్పందన సభ్యులు, శివోహం సభ్యులు, స్పందన సుబ్బరామిరెడ్డి మిత్రులు, హితులు పాల్గొన్నారు.

## నిస్సార్‌ను సన్మానించిన వైఎస్ఆర్సిపి నేతలు



వేంపల్లె : ఏప్రిల్ 27 (ప్రభాత వార్త):

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమితులైన షేక్ నిస్సార్ భాషను వైయస్సార్ సిపి నేతలు ఘనంగా సన్మానించారు. పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియామకమైన నిస్సార్ భాషను ఆదివారం వేంపల్లిలో వైఎస్ఆర్సిపి నూర్ భాషా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఓ .రసూల్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ నూరుల్లా, రాష్ట్ర రెడ్డి కమ్యూనిటీ సంఘం అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఈ. వీరారెడ్డి, బీసీ నాయకులు ఈశ్వరయ్య లు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి అధినేత ఆదేశాలు మేరకు తమ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబరు ముత్యాల. ఆంజనేయులు, షేక్ అలీమ్ భాష, రబ్బానీ భాష, నసీం భాష, అయూబ్, మాబు సాబ్ తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన ఉష్ణోగ్రతలు

### ప్రజలకు సేదదీరుస్తున్న చల్లని పానియాలు





రామసముద్రం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :

ఈ ఏడాది వేసవి అధికంగా ఉండడంతో ప్రజలకు వేసవితాపం మొదలైంది...ఎండలు మండుతున్నాయి. ప్రజలు ఎండతాపం తీర్చుకునేందుకు చల్లని పానియాలపై దృష్టి సారించారు. శీతల పానియాలైన కొబ్బరిబొండాలు, మజ్జిగ, కూల్‌డ్రింక్‌లకు గిరాకీ పెరిగింది. కూల్‌డ్రింక్స్ అమ్మే షాపులు కూడా కాస్త రద్దీగా కనపడుతోంది. ఇదే అదునుగా భావించిన దుకాణదారులు ఒకేసారి ధరలు పెంచేశారు. కొబ్బరి బొండాలు తోపుడుబండ్లపై అమ్ముతుంటారు. స్థానిక పిహెచ్‌సి వద్ద బండ్లపై కొబ్బరి బొండాలు లభిస్తాయి. అయితే ఒకొక్క కొబ్బరి బొండం ధర రూ.40నుంచి 45రుపాయల మేరా అమ్ముతున్నారు. దుకాణదారులు కూల్‌డ్రింక్స్ ధరలు గత నెలలో కంటే ఈనెలలో అధిక రేట్లు పెంచుదల చేశారు. పుచ్చకాయలు గత ఏడాది కిలో రూ.10చొప్పున అమ్మకాలు జరిపితే ఈ ఏడాది కిలో రూ.20లు పులకుతోంది. ఈ లెక్కన ఒకొక్క పుచ్చకాయ పెద్దవి రూ.90నుంచి 100ల మేరా వెచ్చించాల్సి వస్తోంది. అయినప్పటికీ పుచ్చకాయలపై ఇష్టంతో ప్రజలు చల్లదనాన్ని కొరుకొంటు ఎగబడి తింటున్నారు. పుచ్చకాయ ముక్క ఒకొక్కటి రూ.15లు చొప్పున అమ్ముతున్నారు. ఇదిలా ఉంటే సాయంత్రం సమయానికి వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడంతో చల్లదనంతో ప్రజలు కొంత సేదతీరుతున్నారు. ఏదైనప్పటికి ప్రజలు అవసరాలను గుర్తించిన కూల్‌డ్రింక్స్ యజమానులు అధిక ధరలకు అమ్మి ప్రజల జేబులను ఖాళీ చేస్తున్నారు. ప్రజలకు ఎండతాపం తీర్చుకోవాలంటే కొబ్బరిబొండాలు, మజ్జిగ, కూల్‌డ్రింక్స్, లస్సీలు, నన్నారీలు వాడక తప్పడం లేదు.

# మంత్రి సుడిగాలి పర్యటన, పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరు

**సంబేపల్లి ఏప్రిల్ 27 ప్రభాతవార్త**



సంబేపల్లి మండలంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి మండల నాయకులతో కలిసి మండలంలో పర్యటించారు ఆదివారం మండల పరిధిలోనే నాగిరెడ్డిగారి పల్లి పంచాయతీలో అన్నప్పగారి పల్లె లో 8 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు ను మంత్రి రాంప్రసాద్ రెడ్డి మంత్రి మేనల్లుడు యువ నాయకులు మోర్య రెడ్డి మండల తెలుగుదేశం నాయకులు మాజీ జెడ్పిటిసి మల్లు నరసారెడ్డి మాజీ సర్పంచ్ నాగేశ్వర్ నాయుడు విష్ణువర్ధన్ రెడ్డి పలువురు తెలుగుదేశం నాయకులతో కలసి ప్రారంభించారు ఈ సందర్భంగా రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి మారుమూల గ్రామంలో సిమెంట్ రోడ్డు డ్రైనేజీ కాలవలు వీధిలైట్లు ఏర్పాటు చేసి గ్రామాలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు ఇందులో భాగంగానే మండలంలో ఎనిమిది లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించడం జరిగిందన్నారు పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషి అనంతరం నాగిరెడ్డి గారి పల్లెలో 27. 60 లక్షల నిర్మించిన మినీ గోకులాలను మంత్రి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాడి రైతుల సంక్షేమానికి ఎనలేని కృషి చేస్తున్నారన్నారు తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పాడి రైతులకు అధిక ప్రాధాన్యతను ఇచ్చి ప్రతి గ్రామానికి మినీ గోకులాలను మంజూరు చేయడం జరిగిందన్నారు సంబేపల్లి మండలంలో నాగిరెడ్డి గారి పల్లెకు 12 మినీ గోకులం మంజూరు చేసి పూర్తి చేయడం జరిగింది అన్నారు ఒక్కొక్క మినీ గోకులానికి 2.30 లక్షల వ్యయంతో నిర్మించడం జరిగిందన్నారు వాటి రైతులకు తమ పశువులను ఎండ వాన బారిన పడకుండా ఎంతో ఉపయోగపడతాయన్నారు రైతులందరూ పాటి రైతులు ప్రభుత్వం అందించే సబ్సిడీలను సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధి చెందాలన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మండిపల్లి సిద్ధారెడ్డి నరసింహనాయుడు నల్ల గంగమ్మ తల్లి స్టోన్ క్రసర్ శ్రీనివాసులు దేవ పట్ల భయ రెడ్డి, శివప్రసాద్ రెడ్డి బోర్ వెల్స్ రామలింగప్ప నాయుడు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## 100 మందికి పిల్లలకు సుల్తాన్

**లక్కిరెడ్డిపల్లి : ఏప్రిల్ 27 ప్రభాత వార్త**



మండల కేంద్రంలోని రాహిద్ మసీదులో ఆదివారం ఉదయం దాదాపు 100 మంది పైగా ముస్లిం పిల్లలకు జామీయత్ ఏ ఇత్తెహదుల్ హింద్ ఆధ్వర్యంలో సున్తీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి చైర్మన్ షేక్ ఖాదర్బాషా, లక్కిరెడ్డిపల్లి ఎస్సై రవీంద్రబాబు, రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్ఎండి షఫీ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సున్తీ చేసిన ముస్లిం పిల్లలకు రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్ఎంబి షఫీ నాయక్ ఉచితంగా మందులు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సున్నా నుంచి తొమ్మిది సంవత్సరాలు వయసుగల ముస్లిం పిల్లలు ఉచితంగా శుచి చేయడం ఓ గొప్ప వరం లాంటిదని ప్రతి ముస్లిం సున్తీ చేయించుకోవాలన్నారు. సున్తీని చేయించుకోవడం వల్ల చాలామంది పిల్లలలో ఆరోగ్యకరంగా ఉంటారని ఎటు టువంటి రోగాలు రావు అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ధరణి కుమార్, ఇర్ఫాన్, బాబ్జి, ముఖరమ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మతసామరస్యం అత్యవసరం : ఇస్కఫ్

**మదనపల్లె, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**

కాశ్మీర్‌లో పర్యాటకులపై తీవ్రవాద ముష్కరులు జరిపిన హత్యాకాండను ఇస్కఫ్ 20వ రాష్ట్ర మహాసభ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. విపత్కర వాతావరణంలో మతసామరస్యంను పాటించాలని పిలుపునిచ్చింది. ఇస్కఫ్ రాష్ట్ర మహాసభల ముగింపు సందర్భంగా ఆదివారం మదనపల్లె డిక్లరేషన్ సంస్థ నూతన రాష్ట్ర అధ్యక్షులుగా కాగితాల రాజశేఖర్ ఎన్నుకొన్నారు. ఇస్కఫ్ ప్రపంచ శాంతిని కోరుతూ సామ్రాజ్యవాద వ్యతిరేక పాసిస్ట్ చర్యలకు వ్యతిరేకంగా ఆవిర్భవించిందన్నారు. రాష్ట్రం 20వ మహాసభ తీర్మాణాలను ఏకగ్రీవంగా ఆమోదించిందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడి దారి వ్యవస్థ చేస్తున్న పర్యావరణ విధ్వంసానికి వ్యతిరేకంగా ఇస్కఫ్ నిక్కచ్చిగా పనిచేస్తుందన్నారు. ఇస్కఫ్ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యవర్గంలనో అధ్యక్షులుగా కె.రాజశేఖర్,ఉప ప్రధాన కార్యదర్శిగా ఎస్.నరసింహులు, తుంగ శ్రీధర్‌రావు, ప్రధాన కార్యదర్శులుగా ఎం.మాధవరావు, ప్రచార కార్యదర్శిగా డివి.శివకుమార్‌లను ఎన్నుకోవడం జరిగిందన్నారు.

## సమ్మర్‌క్యాంపును సద్వినియోగం చేసుకోండి

**కురబలకోట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన కురబలకోట శాఖాగ్రంధాలయంలో ఉచిత సమ్మర్‌క్యాంపును వేసవి సెలవుల్లో విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంధాలయ అధికారి బి.చంద్రశేఖర్‌నాయక్ కోరారు. ఈనెల 28నుంచి జూన్ 6వరకు ఈ క్యాంపును నిర్వహిస్తామని ఆయనతెలిపారు. విద్యార్థులు గ్రంధాలయానికి విచ్చేసి పుస్తక పఠనాన్ని పెంపొందించుకోవాలని కోరారు. విజ్ఞాన వికాసంతో పాటు స్పోకన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, పెయింటింగ్, పేపర్ క్రాఫ్ట్ తదితర వాటిపై శిక్షణ కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలి : ఎంఈఓ

**కురబలకోట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**



ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని మండల విద్యాధికారి కె.ద్వారకనాథ్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో హాజరుశాతం నమోదుకు స్పెషల్‌డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో హాజరుశాతం పెరిగేందుకు ఈ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశంచామన్నారు. కూటమి ప్రభుత్వం పాఠశాలల్లో చేరిన విద్యార్థులకు యూనిఫామ్, బూట్లు, పాఠ్యపుస్తకాలు, రుచి, శుచికరమైన మధ్యాహ్న భోజనం, తెలుగు, ఆంగ్లమధ్యమ బోధనలతో పాటు తల్లికి వందనం ఈ ఏడాది మేనెలలో అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని ఆయన తెలిపారు. అంతేకాకుండా ఈ ఏడాది పదవతరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ హైస్కూల్‌లో మంచి ఫలితాలు కూడా వచ్చాయని ఆయన తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించేందుకు చొరవ చూపాలని ఆయన కోరారు.

## ప్రతి పౌరుడు ఉద్యమించాలి



**మైదుకూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

రాయలసీమ జిల్లాలలో సాగు, తాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమలు, విద్య, వైద్య మౌలిక వసతుల సదుపాయాల కోసం రాయలసీమలోని ప్రతి పౌరుడు తమ హక్కులతో పాటు ప్రాంత అభివృద్ధి కోసం ఐక్యమై ఉద్యమించినప్పుడే అభివృద్ధి చెందుతుందని.రైతు సేవాసమితి కడప జిల్లా అధ్యక్షుడు ఏవి. రమణ అధ్యక్షతన మైదుకూరు పట్టణంలోని స్థానిక మేధా డిఫెన్స్ అకాడమీలో జరిగిన రాయలసీమపై చర్చా వేదికలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ కోరారు.చర్చ వేదిక కార్యక్రమంలో ప్రజాస్వామ్య పరిరక్షణ హక్కుల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతపురం పట్టణానికిచెందిన ఆర్.రామ్ కుమార్, ఎర్రగుంట్ల కు చెందిన ఆర్.టి.పి.పి కార్మిక నేత వి.సుబ్బిరెడ్డి, కడప జిల్లా కోర్టు న్యాయవాదుల సంఘం మాజీ అధ్యక్షులు కడప పట్టణ బొగ్గుల గుర్రప్ప నాయుడు, సీనియర్ రైతు గోశెట్టి వెంకటరమణయ్య తదితరులు మాట్లాడుతూ రాయలసీమ జిల్లాల నుంచి అసెంబ్లీకి ఎన్నికై రాష్ట్ర ముఖ్యమంత్రులుగా అవుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పాలించారు. అయినా రాయలసీమ అభివృద్ధికి ఎటువంటి కృషి చేయలేదన్నారు. రాయలసీమ జిల్లాలలో రైతుల ఎదుర్కొంటున్న టువంటి సమస్యల పైన ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఇటువంటి పరిస్థితుల్లో రాయలసీమ జిల్లాలలో అన్ని రంగాలకు సంబంధించిన పౌరులు జిల్లాలో ఉద్యమించకుండా రాయలసీమ లోని అన్ని జిల్లాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన ఐక్యమై అన్ని జిల్లాలలో ఒకేసారి ఉద్యమించాలని చర్చ వేదికలో పాల్గొన్న వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పై వారితోపాటు రైతుసేవా సమితి పొద్దుటూరు నియోజకవర్గ అధ్యక్షులు ఆవుల. రఘురాముడు,నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మాడిశెట్టి సహదేవుడు, పట్టణ, మండల అధ్యక్ష కార్యదర్శులు రామ్మోహన్, శ్రీనివాసులు, పాములేటి నరసింహ, జీవి.సత్రం ఎల్లయ్య సీనియర్ రైతు నాయకులు మూలే.సుబ్బారెడ్డి, లక్ష్మీ నారాయణ, కాజీపేట మాలకొండయ్య, పొద్దుటూరు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పరమ పవిత్ర త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

**జమ్మలమడుగు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**



శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులతో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక జమ్మలమడుగు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఆదివారం పెద్దముడియం మండలంలోని భూతమాపురం భీమగుండం గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం జరిగిందని ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక జమ్మలమడుగు కమిటీ అధ్యక్షులు రంగనాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక జమ్మలమడుగు కమిటీ అధ్యక్షుడు, సభ్యులు రంగనాయకులు, వెంకటరెడ్డి, రమణ, రమణమ్మ, శివ, సుజిశ్విని, అమరావతి, నాగరాజు, రాజేశ్వరి, త్రైతేశ్వరి, శార్వరీ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌హెచ్‌ఆర్‌పీసీఐఎల్ సభ్యులతో కలయిక

**జమ్మలమడుగు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**




భవిష్యత్ కార్యాచరణ నిమిత్తం ఎల్‌హెచ్‌ఆర్‌పీసీఐఎల్ సభ్యులతో ముఖ్యమైన అంశాల గురించి చర్చించేందుకు ఫౌండర్ మరియు నేషనల్ ఛైర్మన్ జీపీ నరసింహులు కలిశారు. రాయలసీమ జిల్లాల విభాగ జనరల్ సెక్రటరీ శ్రీనివాసులు మాట్లాడుతూ ఎల్‌హెచ్‌ఆర్‌పీసీఐఎల్ సంస్థలో ఎవరి వంతు వారు విరివిగా సభ్యులను చేర్చి సంస్థను బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ విభాగ సభ్యులు కొండయ్య, చౌడేశ్వరరావు, కడప జిల్లా విభాగ సభ్యులు ఉదయ భాస్కర్, అన్వర్ అలీ, రెహ్మాన్, చాంద్‌బాషా, వెంకటేశ్వర్లు, జమ్మలమడుగు పట్టణ విభాగ సభ్యులు సుధాకర్, నరసింహులు, ఉపేంద్ర, మైలవరం మండల విభాగ సభ్యులు పాములేటి, రవీంద్ర, రవికుమార్ తదితరులు తెలిపారు.

## నియోజకవర్గస్థాయి ఆత్మీయ సమావేశం

**పోరుమామిళ్ల రూరల్, ఏప్రిల్ 27ప్రభాతవార్త:**



అసోసియేషన్ ఆఫ్ సెక్రటేరియట్ ఇంజనీర్స్, వైయస్సార్ జిల్లా విభాగం వారి ఆధ్వర్యంలో ఆదివారం బద్వేల్ నియోజకవర్గంలో పోరుమామిళ్ల, బద్వేలు వేదికలుగా ఆత్మీయ సమావేశములు నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు యొక్క ప్రధాన సమస్యలు అయినటువంటి ప్రమోషనల్ ఛానల్, వివిధ ఇంజనీరింగ్ విభాగములలో విలీనం, క్షేత్రస్థాయిలో ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ ఎదుర్కొన్నటువంటి వివిధ సమస్యల గురించి విపులముగా చర్చించడం జరిగింది. ఈ సమస్యల పరిష్కారమునకు క్షేత్రస్థాయి నుంచి ప్రతి ఇంజనీరింగ్ అసిస్టెంట్ ముందుకు వచ్చి ఐకమత్యముగా వారి యొక్క సహాయ సహకారాలు అందించవలసినదిగా సంఘం నుంచి పిలుపును ఇవ్వడం జరిగినది. దీనికి వారి నుంచి మంచి స్పందన వచ్చినది. భవిష్యత్తు కాలంలో సంఘం పేరు మీద ఒక వెబ్సైట్ ని కూడా ప్రారంభించి తద్వారా ఫిర్యాదుల సేకరణ , వివిధ ఉపయోగకరమైన కార్యకలాపములు జరపబడునని సంఘ పెద్దలు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ శ్రీకర రావు, జిల్లా ప్రెసిడెంట్ శ్రీ మురళీధర్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ దామోదర్ గారు,జిల్లా వైస్ ప్రెసిడెంట్లు సుబ్బారెడ్డి. ఖలీల్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## 139వ మేడే ని జయప్రదం చేయండి

**పోరుమామిళ్ల రూరల్, ఏప్రిల్ 27ప్రభాతవార్త:**



మే 1వ తేదీన పోరుమామిళ్ల పట్టణంలో జరగబోయే 139వ మేడే కార్యక్రమంలో కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటియుసి మండల అధ్యక్షులు పీరయ్య, మండల సహాయ కార్యదర్శి కేశవలు ఏఐటీయూసీ కార్యాలయంలో కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి కూటమి అయిన ఎన్ డి ఏ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మలుచుకుని కార్మికులు ప్రాణాలు అర్పించి సాధించుకున్న 44 చట్టాలను నాలుగు కోట్లుగా మార్చి కార్మికుల జీవితాలతో చెలగాడటం సరైనది కాదన్నారు. ఈ చట్టాల కారణంగా కార్మికుల పని గంటలు పెరిగి,వారు ఇంతవరకు సాధించుకున్న ఎనిమిది గంటల పని దినం, కనీస వేతన చట్టాలు కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని ఈ నిరంకుశ ప్రభుత్వ విధానాలను ప్రతి ఒక్క ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుడు వ్యతిరేకించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, సుబ్బు, కాశీం తదితరులు పాల్గొన్నారు.

# రెండు ఇండ్లల్లో చోరీ

### భారీగా బంగారు నగలు, డబ్బు దోచుకెళ్లిన దుండగులు

**కురబలకోట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన కురబలకోటలో రెండు ఇండ్లల్లో చోరీలు జరిగాయి. ఈ సంఘటనలు కుటుంబసభ్యులు ఇంటిలో ఎవరూ లేని సమయాల్లో ఈ చోరీలు జరిగాయి. ఇంటిలోని నగలు, నగదును గుర్తు తెలియని దుండగులు దోచుకెళ్ళినట్లు బాధితులు తెలిపారు. కురబలకోట హైస్కూల్‌కు సమీపాన నివాసం ఉంటున్న పేటా మస్తాన్ చికిత్సల నిమిత్తం మూడురోజుల క్రితం తిరుపతికి వెళ్ళాడు. కుమార్తె పరీక్షల నిమిత్తం మదనపల్లెకు వెళ్ళేది. ఇదే అదునుగా బావించిన గుర్తు తెలియన దుండగులు ఇంటి వెనుకవైపు నుంచి బాత్‌రూమ్ గ్రిల్స్‌ను తొలగించి లోనికి ప్రవేశించారు. బెడ్‌రూమ్‌లో దాచిన నగదు, నగలను దోచుకెళ్ళారు. తిరుపతి నుంచి మస్తాన్ శనివారం రాత్రి ఇంటికి వచ్చాడు. గమనించిన మస్తాన్ చోరీ జరిగినట్లు గుర్తించాడు. ప్రశాంతనగర్ వీధిలోని కాపురం ఉంటున్న వరాల లక్ష్మిదేవి ఇంటిలో చోరీ జరిగినట్లు గుర్తించారు. బీరువాలోని బంగారు నగలు, నగదు చోరీకి గురయ్యాయని ముదివేడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటనాస్థలాన్ని పరిశీలించారు. క్లూస్‌టీమ్ వేలిముద్రలను సేకరించారు. బాగా తెలిసిన వారే ఈ చోరీలకు పాల్పడి ఉండవచ్చునన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కేసు దర్యాప్తులో ఉంది.

## క్రీడాకారుడు రెడ్డిరాం సేవలు చిరస్మరణీయం

**వాల్మీకిపురం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:**



పట్టణానికి చెందిన సీనియర్ క్రీడాకారుడు నామాల రెడ్డిరాం(49) బాస్కెట్ బాల్ క్రీడలో అందించిన సేవలు చిరస్మరణీయమని బాస్కెట్బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, సీఎస్ఆర్ సంస్థల అధినేత చింతల శ్రీధర్ రెడ్డి అన్నారు ఆదివారం ఉదయం రెడ్డిరాంకు గుండెపోటు రావడంతో ఆకస్మికంగా మృతి చెందాడు. సీఎస్ఆర్ బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 25 ఏళ్లుగా రెడ్డిరాం బాస్కెట్ బాల్ క్రీడాకారులకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నారు. వందలాది మంది యువతను బాస్కెట్ బాల్ క్రీడలో ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దారు స్థానిక సీఎస్ఆర్ బాస్కెట్ బాల్ అసోసియేషన్ క్రీడాకారులు రెడ్డిరాం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంతో మంది క్రీడాకారులకు రెడ్డిరాం గురువుగా ఉంటూ బాస్కెట్ బాల్లో శిక్షణ ఇచ్చారని సీనియర్ క్రీడాకారులు గుర్తు చేసుకున్నారు. రెడ్డిరాం మృతి పట్ల స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, యువత, క్రీడాకారులు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## 30న పాలీసెట్ ప్రవేశ పరీక్ష

**ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

ఈనెల 30న పాలీసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ జె.అశోక్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రొద్దుటూరు నందు 4 సెంటర్లలో సీబీఐటీ, శ్రీ బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, వైవీ ఇంజినీరింగ్ కాలేజీ, కామిశెట్టి సుబ్బారావు డిగ్రీ కళాశాలలో 4135 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్‌టికెట్, పెన్ను, పెన్సిల్, ఆధార్‌కార్డుతో ఒక గంట ముందు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఏదచం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు జరుగుతుందన్నారు.

## కనబడుట లేదు..

**ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**



కొర్రపాటి మహేశ్వరి (వయసు 26 సం), భర్త గంగిశెట్టి పవన్ కుమార్ అలియాస్ శివ, ఆర్/ఒ అపోజిట్ జీవన్ జ్యోతి స్కూల్, విజయనగరం వీధి, అను ఆమె నిన్నటి దినం అనగా 26.4.2025 సాయంత్రం 5 గంటల నుంచి ఇంటి నుండి వెళ్లి పోయి కనబడుట లేదు. ఈ విషయం తన భర్త ఫిర్యాదు మేరకు ప్రొద్దుటూరు వన్‌టౌన్ పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేయడమైనది. ఇంటి నుండి వెళ్లునప్పుడు నీలం రంగు టీ షర్ట్, బ్లాక్ కలర్ నైట్ ప్యాంట్ ధరించి వెళ్లినది. ఆచూకీ తెలిపిన వారు ఈ ప్రొద్దుటూరు 1 టౌన్ పోలీసు వారికి తెలుపగలరు. ప్రొద్దుటూరు వన్‌టౌన్ పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఫోన్ నెంబర్ 9121100856, ఎస్సై నెంబర్ 9121100587, ఎస్సై నెంబర్ 9121100588.

## మానవతా ఆధ్వర్యంలో సన్మానం

**లక్కిరెడ్డిపల్లి : ఏప్రిల్ 27 ప్రభాత వార్త**


వెంకట్రామ రాజును సన్మానిస్తున్న మనవతా సభ్యులు

నూతనంగా ఏర్పాటైన హాస్పిటల్ కమిటీ సభ్యుడు కొండూరు వెంకట్రామ రాజును మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మంచి విలువలతో కూడిన సంస్థ, ఆ సంస్థ చేసే కార్యక్రమాలను వివరించారు. తర్వాత కేంద్ర కమిటీ సభ్యులు వై .ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి గ్రామంలో ఒక పేద కుటుంబాన్ని గుర్తించి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయాలని తెలియజేశారు. త్వరలో ఆ కుటుంబానికి ఆర్థిక సాయం కూడా అందజేస్తామని చెప్పారు. అనంతరం సన్మాన గ్రహీత కొండూరు వెంకటరామరాజు మాట్లాడుతూ మంత్రి నా సేవను గుర్తించి నాకు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యునిగా ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. మీ అందరి సూచనలు సలహాలతో ఆసుపత్రిని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మానవత మండల అధ్యక్షుడు ఎస్.ఎం.డి. షఫీ నాయక్, మనవతా జిల్లా సభ్యులు శివయ్య, రామాంజనేయులు, ప్రతాప్ రెడ్డి, రవి శంకర్, పక్కీరయ్య, విశ్వనాద, టైలర్ రవి, తదితరులు పాల్గొన్నారు.

## బైసన్ జట్టు విజయం

**వాల్మీకిపురం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**



సిఐ ప్రసాద్ బాబును సన్మానిస్తున్న దృశ్యం

స్థానిక జీవీఎస్ సీఎస్ క్రీడామైదానంలో చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్, ఏసీఏ ఆధ్వర్యంలో ఆదివారం సీడీసీఏ సీనియర్స్ 2020 లీగ్ క్రికెట్ మ్యాచ్ పోటీలను నిర్వహించారు. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాల్మీకిపురం సీఐ ప్రసాద్ బాబు, ఎస్బీ బ్రాంచి సీఐ రాజారాం, భాజపా నాయకుడు విష్ణు చైతన్యలు హాజరయ్యారు. ఈ మ్యాచ్లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దీపన్ సాయి నిలవడంతో స్థానిక సీఐ దీపన్సాయికి మ్యాన్‌ఆఫ్ మ్యాచ్ అవార్డును అందజేశారు. అంతకు మునుపు జీవీఎస్సీ ఎస్ క్రీడా మైదానంలో 2020 మ్యాచ్లో సీడీసీఏ టైగర్స్ జట్టు, సీడీసీఏ బైసన్స్ క్రికెట్ జట్లు టాస్లో పాల్గొన్నాయి టాస్ గెలిచిన టైగర్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 20 ఓవర్లలో 124 పరుగులు చేసి ఆలౌట్ అయింది అనంతరం బ్యాటింగ్కు దిగిన బైసన్స్ జట్టు 17.2 ఓవర్లలో 102 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది 22 పరుగుల తేడాతో టైగర్స్ జట్టు విజయాన్ని కైవసం చేసుకుంది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్కుమార్, జిల్లా క్రికెట్ అసోసియేషన్ కోచ్ సునీల్ కుమార్, వీసీసీ సభ్యులు భరత్, ఉదయ్, షాహెద్, రామకృష్ణ, ఆర్. ఎం. ముజీర్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిక్కిరిసిన క్యూలైన్లు

**లక్కిరెడ్డిపల్లె; ఏప్రిల్ 27 ప్రభాతవార్త**



మండలంలోని శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ తల్లికి వేలాది మంది భక్తులు ఆదివారం బోనాలు సమర్పించి తలనీలాలు అర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. జాతర ముగిసిన తర్వాత రెండవ ఆదివారం కావడంతో గ్రామ బోనాలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల కు చెందిన భక్తులే కాకుండా వివిధ ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు ఆలయం కి తరలి రావడంతో అమ్మవారి దర్శనం కోసం తెల్లవారుజాము నుండే క్యూలైన్లో భక్తులు వేచి ఉండాల్సి వచ్చింది. లక్కిరెడ్డిపల్లె పోలీసులుతో పాటు ఆలయ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు , ఆలయ పూజారులు చెల్లు గంగన్న కుమారులు సురేంద్ర యాదవ్ భక్తులకు అమ్మవారి దర్శనాన్ని కల్పించే విధంగా చొరవ చూపుతూ అమ్మవారి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు.ఆలయ ప్రాంగణం చుట్టూ శీతల పానీయాలు అంగళ్లు, మిఠాయి కొట్టులు, అత్యధికంగా చెరుకుల బండ్లు ఆలయం ప్రాంగణం కి చేరుకోవడంతో చిన్న పాటి జాతరను తలపించింది.ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో భక్తులకు చలువ పందిళ్లు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పూజలు వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సు పరీక్షలు

**కురబలకోట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**

మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు, అధ్యాపకులకు నేషనల్ ప్రోగ్రామ్ అండ్ టెక్నాలజీస్ ఎనహాన్స్‌డు లర్నింగ్(ఆన్‌లైన్ సర్టిఫికెట్లు కోర్సులను) నిర్వహించారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాస్ స్వయం అను పేరుతో నిర్వహించే సర్టిఫికెట్ కోర్సు ఆన్‌లైన్ పరీక్షలను శుక్రవారం నుంచి మిట్స్ నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. మూడురోజులు పాటు నిర్వహించిన ఈ పరీక్షలకు 3793మంది హాజరైనట్లు, ఏడాదికి రెండుసార్లు ఇలాంటి పరీక్షలు ఎంపిటిఎల్ నిర్వహిస్తోందని, ఉత్తీర్ణులైన వారికి ఆన్‌లైన్ సర్టిఫికెట్లను అందజేస్తారన్నారు.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసిన ఖూన్‌క రిస్తా ఛైర్మన్ యం. తారిక్ అలీ.



కడప నగర ప్రముఖ యం.యం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మహబూబ్ బీ అను మహిళకి అత్యవసర చికిత్స నిమిత్తం బీ పాజిటివ్ రక్తం అవసరం అని పేషంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ ఖూన్ క రిస్తా చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ తారిక్ అలీని సంప్రదించగా వెంటనే స్పందించి బృహదా బ్లడ్ బ్యాంక్ కి వెళ్ళి రక్తదానం చేయడం జరిగింది.గత పది సంవత్సరాలుగా కరోనా కాలం,ఎండ కాలం,వేసవి కాలం,సంవత్సరంలో ప్రతి నిమిషం రక్తదానం చెయ్యడం మరియు ఇతర రక్తదాతలతో రక్తదానం చేపించడంలో తమ వంతు సహాయం చేస్తూనే ఉన్నాం అని తారీఖ అలీ తెలిపారు. ఇప్పటి వరకు తను స్వతహాగా 49 సార్లు రక్తదానం చేశానని తెలిపారు. అత్యవసర సమయంలో రక్తదానం చేసిన తారిక్ అలీకి బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, పేషంట్ బంధువులు,స్నేహితులు అభినందించారు,ఈ కార్యక్రమం లో పీపుల్ రెస్పాన్సిబుల్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు ప్రదీప్,షబ్బీర,బృహదా బ్లడ్ బ్యాంక్ సిబ్బంది,రాము,బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

## మానవ సేవలు భేష్

**పీలేరు ఏప్రిల్ 27 ప్రభాతవార్త:**


సేవా కార్యక్రమాలు అధ్యక్షులు శెట్టి సుబ్రహ్మణ్యం

పీలేరు మానవత సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలు వినూత్న కార్యక్రమాలు అభిలష నీయంగా ఉన్నాయని మానవతా కమిటీ సభ్యులు తెలియజేశారు. సంస్థ అధ్యక్షులు శెట్టి సుబ్రహ్మణ్యం,అధ్యక్షతన ఆదివారం పీలేరులో జరిగిన నెలవారి సమీక్ష సమావేశంలో చైర్మన్ డా. వి రామచంద్ర మాట్లాడుతూ గత సంవత్సరం మానవత పీలేరు చేపట్టిన కార్యక్రమాలను తెలియజేస్తూ కెరీర్ గైడెన్స్,నైతిక విలువలపై సెమినార్లు, బీదలకు దుప్పట్లు, స్వెటర్లు అన్నదానము బీద విద్యార్థులకు స్కాలర్షిప్లు ఇవ్వడం వంటి కార్యక్రమాలు చేపట్టామని వాటికి సభ్యుల ఆమోదం తెలిపినారని, అదేవిధంగా రాబోయే సంవత్సరంలో కూడా సంక్షేమ సేవా కార్యక్రమాలు చేయుటకు ప్రయత్నించాలని కోరినారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాబోయే విద్య సంవత్సరంలో పాఠశాలల్లో అత్యధిక నమోదు చేయించే పాఠశాలలకు మరియు ఉపాధ్యాయులకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వాలని సూచించారు. కమిటీ సభ్యులు తగు సూచనలు ఇస్తూ పేద విద్యార్థులకు స్కాలర్షిప్లు సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శెట్టి సుబ్రహ్మణ్యం కో చైర్మన్ కృష్ణమూర్తి, కన్వీనర్ వైవి రమణ, కోశాధికారి ఎం జగన్ మోహన్ ,సభ్యులు పెంజూరి అశోక్, ఎం నాగరాజు ,జివి రమణ అక్రమ భాష ,గఫార్ సాహెబ్ ,పోతం శెట్టి రమేష్ హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాలల ఆత్మ గౌరవ ఏకీకరణ పై సమావేశం

**పీలేరు ఏప్రిల్ 27 ప్రభాతవార్త;**


సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

అఖిల భారత మాలసంఘాల జేఏసీ ఉమ్మడి చిత్తూరు జిల్లాల అధ్యక్షులు గుర్రం నారాయణ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా నాయకులు నక్క వెంకటరమణ అధ్యక్షతన మాల మేధావులు, ప్రతినిధులతో ఆదివారం అత్యవసర రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో మాలలకు జరుగుతున్నటువంటి అన్యాయాలను, దాడులు లను, మరియు వర్గీకరణ గురించి మాలలు ఏ విధంగా ఎదుర్కోవాలో చర్చించడం జరిగింది. ఇటీవల కాలంలో పిఠాపురం నియోజక వర్గం లో దళితులను ఊరినుంచి బహిష్కరించడం చాలా బాధకారం ఈ కూటమి బ్రభుత్వం వారు బహిష్కరణ కు గురి అయినటువంటి దళితులకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నాము. ఈ సమావేశం లో ఎం ఎం ఐక్యవేదిక రాయలసీమ రీజనల్ కన్వీనర్ చీకటిపల్లి రామాంజులు, గౌరవ సలహదారులు గుండ్లూరు జయ రామ చెంద్రయ్య, జిల్లా నాయకులు మద్యల రమేష్, మండల అధ్యక్షులు చీకటిపల్లి మల్లికార్జున, అఖిలభారత మాలసంఘాల జేఏసీ మండల అధ్యక్షులు గుండ్లూరు నాగరాజా, ప్రధానకార్యదర్శి శివ నందన్ మరియు మల్లేపల్లి చెంద్రయ్య, మల్లతోటి నరేష్,గుర్రం లోకానాదం, గుర్రం సురేంద్ర, మరియు రిటైడ్ ఉద్యోగస్తులు మాల మేధాలు పాల్గొని ఈ సమావేశాన్ని జయప్రదం చేతడం జరిగింది.

## తంబళ్లపల్లె పోలీస్ స్టేషన్ నిర్వహణ బేష్.

**తంబళ్లపల్లె ఏప్రిల్ 27 ప్రభాతవార్త ః**



తంబళ్లపల్లె పోలీస్ స్టేషన్ నిర్వహణ తీరు బాగుందని మదనపల్లె డి.ఎస్.పి ఎస్.మహేంద్ర ప్రశంసించారు. ఆదివారం ఆయన తంబళ్లపల్లె పోలీస్ స్టేషన్ ఆకస్మిక నిర్వహించి క్రైమ్ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మండలంలో అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పెంచి, పాత నేరస్తుల కదలికలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. జూదాలు, కోడి పందాలు, నాటు సారా తయారీ, కర్ణాటక అక్రమ మద్యంపై ఉక్కు పాదం మోపాలన్నారు. మహిళా సంరక్షణ, డ్రగ్స్ నియంత్రణపై సంబంధిత యాప్‌లపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మారుమూల గ్రామాలలో జరిగే అసాంఘిక కార్యక్రమాలు స్థానిక మహిళా పోలీసుల సహకారంతో అరికట్టడానికి కృషి చేయాలన్నారు. వేసవి దృశ్య ప్రజల సంచారం ఉండే చోటు చలివేంద్రం ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించే చిన్నపాటి తగాదాలను సామరస్యంగా పరిష్కరించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పచ్చదనం పెంపు పై ఎస్సై తో పాటు సిబ్బందిని ప్రశంసించారు. ఆయన వెంట ఎస్సై లోకేష్ రెడ్డి, ఏఎస్ఐ నర్సింహులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

**పెనగలూరు ఏప్రిల్ 28 ప్రభాతవార్త**

మండలంలోని 5 ప్రైవేటు పాఠశాలల్లో 1 తరగతిలో ఉచితంగా 25 శాతం సీట్లను కేటాయించడం జరిగిందని ఎంఈఓ గిరి వరదయ్య తెలిపారు. 2025 26 విద్యా సంవత్సరానికి ఉచిత అడ్మిషన్లు ప్రారంభమై, రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సిబిఎస్‌సి, ఐసిఎస్‌ఈ, ఐబి,పాఠ్యాంశాలను అనుసరిస్తున్న పాఠశాలల్లో ప్రవేశం కొరకు విద్యార్థి ఏప్రిల్ 1, 2018 నుంచి మార్చి 31 ,2019 మధ్య జన్మించి, 6 సంవత్సరాలు నిండి ఉండాలని తెలిపారు. స్టేట్ పాఠ్యాంశాలను బోధిస్తున్న పాఠశాలల్లో ప్రవేశం కోసం విద్యార్థి జూన్ 1, 2019 నుంచి మే 31, 2020 మధ్య జన్మించి 5 సంవత్సరాలు నిండి ఉండాలన్నారు.

మండల పరిధిలో ప్రైవేట్ పాఠశాల లైన శ్రీ సాయి విద్యా మందిర్ ప్రాథమికోన్నత పాఠశాల మరియు ఇన్ఫాంట్ జీసస్ ప్రాథమికోన్నత పాఠశాల పెనగలూరు, హీరా ప్రాథమిక పాఠశాల,ఓబిలి, శ్రీ సాయి వికాస్ మరియు రాజమాత ప్రాథమి కోన్నత పాఠశాల చక్రంపేట, పాఠశా లలకు అర్హులైన విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 28 నుంచి మే 15వ తేదీ లోపల దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. www.csc.ap.gov.in వెబ్సైట్‌ను సంప్రదించి, ఆన్లైన్లో లేదా సచివాలయంలో కానీ, మండల విద్యా శాఖ అధికారి కార్యాలయంలో గాని, మీసేవ కేంద్రాలలో గాని, దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. అర్హత కలిగిన పేద విద్యార్థులకు ప్రభుత్వము కల్పించిన గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ కోరారు.

## అత్యుత్తమ సేవా సంస్థ లయన్స్ క్లబ్



(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)

రాజంపేట గీతాంజలి డిగ్రీ కళాశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 316 జె మూడవ క్యాబినెట్ మీటింగ్ ఆదివారం లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గౌతమ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి నెల్లూరు జిల్లా, అనంతపూర్ జిల్లా, కర్నూలు జిల్లా, కడప జిల్లా లైన్స్ ముఖ్య ప్రతినిధులు అందరూ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో దాదాపు అన్ని దేశాల్లో లక్షల కొద్ది సభ్యులతో వేలకొద్దీ క్లబ్బులతో ప్రపంచంలో ఎక్కడో ఒకచోట ప్రతి నిమిషం సేవ చేస్తున్న ఏకైక సంస్థ లయన్స్ క్లబ్ అని అటువంటి క్లబ్బుల్లో సభ్యులుగా ఉండడం మనకందరికీ గర్వకారణమన్నారు. ప్రజలకు ఎక్కడ ఏ ఇబ్బంది వచ్చినా ఆపద వచ్చిన లయన్స్ క్లబ్ ముందుంటుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ 1 గోపాలకృష్ణ, డిస్టిక్ గవర్నర్ 2 విరూపాక్ష రెడ్డి, ఎలక్ట్ గవర్నర్ వైవి రావు, రీజన్ చైర్మన్ సంభావ వెంకటరమణ, జోన్ చైర్మన్ సుబ్రమణ్యం రాజు, డిస్ట్రిక్ట్ చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు, క్లబ్ ప్రెసిడెంట్ నరసింహ రాజు, కార్యదర్శి పి సంతోష్, కోశాధికారి నరసింహ, క్లబ్ సభ్యులు డాక్టర్ సుధాకర్, డాక్టర్ నవీన్, డాక్టర్ బాలరాజు, నాశరుద్దీన్, విజయ్ కుమార్ రాజు, రామచంద్ర రాజు, దండే రవికుమార్, పెనిగలపాటి చంద్ర నాయుడు, హరినాథ్ రెడ్డి మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ సేవలందించినందుకు గాను లయన్స్ గవర్నర్ గౌతమ్, డిస్ట్రిక్ట్ చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడుకి ప్రత్యేక పిన్ను బహుకరించారు.

## మోటారు ద్వారా నీరు విడుదల చేసిన మంత్రి



చిన్నమండెం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :

మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆదివారం చిన్నమండెం మండలం, బోనమల గ్రామం నాగూరు వాండ్లపల్లె, మరియు బోనముల హరిజనవాడకు మోటార్లు బిగించి గ్రామానికి నీరు విడుదల చేయడం జరిగింది. గ్రామస్థుల కోరిక మేరకు గ్రామంలో నీటి సమస్యకు శాశ్విత పరిష్కారం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి గ్రామంలోని మలసానమ్మగుడిలో పూజలు నిర్వహించారు. బోనమ్మలనాగూరువాండ్లపల్లె, బోనమల హరిజనవాడకు నీరు విడుదల చేసిన శుభ సందర్భంగా గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు గ్రామ ప్రజలకు అన్నం వడ్డించారు. గ్రామస్థులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు .

## బ్రహ్మోత్సవాల గోడపత్రికల ఆవిష్కరన



రాజంపేట అర్బన్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త

రాజంపేట పట్టణం భువనగిరి పల్లె శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల గోడపత్రికలను ఆలయ పాలకొరకు సభ్యులతో పాటు ధర్మకర్త పసుపులేటి వీర ప్రదీప్ కుమార్ ఆదివారం ఆవిష్కరించారు. ఆలయ ధర్మకర్తలు మాట్లాడుతూ మే నెల 10వ తేదీ నుంచి 14వ తేదీ వరకు నిర్వహించు బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తామన్నారు. అత్యంత భక్తి భావంతో సాంప్రదాయ బద్ధముగా 13వ తారీకు జరిగే కళ్యాణ మహోత్సవానికి రాజంపేటలోని నలు మూలల నుండి వచ్చే జనాభా కు ప్రతిష్టాత్మకంగా అన్ని రకాల సౌకర్యాలు కలగజేసామని తెలియజేశారు. కళ్యాణ మహోత్సవానికి కళ్యాణ మహోత్సవానికి విచ్చేసి ప్రతి ఒక్కరూ స్వామివారి కరుణ కృపా కటాక్షాలకు పాత్రులు కావాలని కోరారు.

## పూర్వ విద్యార్థుల ఘనంగా ఆత్మీయ సమ్మేళనం

మైదుకూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:

మైదుకూరు నంద్యాల రోడ్డు కశెట్టి కళ్యాణ మండపంలో ఆదివారం 2004, 2005, సంవత్సర 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సమ్మేళనం నిర్వహించారు. తాము చదువుకున్న పాఠశాలలో ఒకే వేదికపై కలుసుకోవాలన్న ఆలోచనతో గత వారం రోజుల నుంచే పూర్వ విద్యార్థులు ప్రణాళిక రూపొందించుకొని ఈరోజు సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్య బోధించిన గురువులకు మెమొంటోల్లు శాలువాలతో ఘనంగా సత్కరించారు. బాల్యంలో తాము చదువుకున్న పాఠశాలలో తీపి గుర్తులను గుర్తుతెచ్చుకొని సరదాగా నవ్వులతో ఒకరికొకరు ఆనందాలను పంచుకున్నారు. అప్పటి బాల్య స్నేహితుల తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఎక్కడికెక్కడో స్థిరపడిన పలువురు పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకోవడం ఎంతగానో ఆనందాన్ని ఇచ్చిందని తమ తమ ఉపన్యాసాలలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శివ సూర్య హై స్కూల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గిరి, కరీముల్లా, జాకీర్, రంగరాజు, వెంకటరమణ, లక్ష్మీ, నాగ ముని పాల్గొని తమ అమూల్యమైన ప్రసంగాలతో విద్యార్థులను అలరించారు. ఈ కార్యక్రమంలో 2004,2005, పదవ తరగతి పూర్వ విద్యార్థులు వేదికపై ఒకరికొకరు వారు చేస్తున్న విషయాలపై ఒకరికొకరు పంచుకున్నారు.



## ప్రత్యేక పూజలు అందుకున్న నాగారపమ్మ

సుండుపల్లె, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:



మండల పరిధిలోని పెద్దినేని కాలువ గ్రామపంచాయతీ బండకాడ ఈడిగ పల్లెలో వెలసిన శ్రీ నాగారపమ్మ తల్లిని ఆదివారం ఉదయాన్నే పూజారులు అమ్మవారిని పూలు, పట్టువస్త్రాలు, బంగారు ఆభరణాలతో అలంకరించారు. అనంతరం భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకుని బోనాలు, తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

## జ్యోతిరావు పూలే జాతీయ ఐకాన్ పురస్కారాలు

పీలేరు ఏప్రిల్ 27 ప్రభాతవార్త :

ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసులు మహాత్మ జ్యోతిరావు పూలే జాతీయ ఐకాన్ పురస్కారాలు అందుకున్నారు. ఆదివారం తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రిలోని ఆనం రోటరీ హాల్లో అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఈ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని పెనుమూరుకు చెందిన ప్రముఖ తంత్ర జ్యోతిష్యులు చింతా రుక్మాంగద రావు, పీలేరుకు చెందిన ప్రముఖ బహుభాషా నాటక, సినిమా, లఘు చిత్రాల కళాకారుడు, పాత్రికేయుడు, సామాజిక సేవా కార్యకర్త ఖాదర్ బాష షేక్, ప్రముఖ పద్యకవి, తెలుగు భాషా సమితి అధ్యక్షులు జలకనూరి మురళీధర్ రాజు, రేగళ్ళుకు చెందిన ప్రముఖ సామాజిక సేవా కార్యకర్త యలిచెలమల షామీర్ లు అందుకున్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి, కడపకు చెందిన ట్రాన్స్ జెండర్, ప్రముఖ సామాజిక సేవా కార్యకర్త డాక్టర్ షేక్ సమీరా ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని విభిన్న రంగాలకు చెందిన పలువురికి జాతీయ స్థాయి ఐకాన్ పునస్కారాలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేడిది సుబ్బయ్య ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మేడిది వెంకటేశ్వర రావు, అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ ఎస్. సరోజనమ్మ చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పర్యావరణ వేత్త పిట్టల రవిబాబు, ప్రముఖ యోగ గురువు నారాయణరెడ్డి, కుమారస్వామి, డాక్టర్ కొండా సతీష్ తదితరులు పాల్గొన్నారు.



పురస్కారాలు అందుకున్న తంత్ర జ్యోతిష్యులు

## పేద ముస్లింలకు న్యాయం చేసేందుకు వక్ఫ్ సవరణ చట్టం

ప్రొద్దుటూరు ఏప్రిల్ 27 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వక్ఫ్ సవరణ చట్టం దేశంలోని పేద ముస్లింల కు న్యాయం చేసేందుకేనని బిజెపి రాష్ట్ర నేతలు తెలిపారు. ఆదివారం స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమం లో వక్ఫ్ సవరణ చట్టం పై జిల్లా కన్వీనర్ అరకటవేముల హరినారాయణ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాపు రామచంద్రారెడ్డి, మిట్టా పార్థసారధి, రాయలసీమ మైనార్టీ ఇన్చార్జ్ రఫీ, షకీలా భాను, కో కన్వీనర్ గాలి హరి లు హాజరయ్యారని నిర్వాహకులు తెలిపారు. ఈ చట్టం ద్వారా ముస్లిం పేదలకు న్యాయం జరుగుతుందే కానీ అందులో అంతర్గత వ్యవహారం ఏదీ లేదని తెలిపారు. ఈ సందర్భంగా వక్ఫ్ సవరణ చట్టంలో ఉన్న అంశాలను అన్నింటిని పొందుపరచిన పత్రాన్ని వారు ఆవిష్కరించారు. దీని ద్వారా హిందుస్థాన్ లో ఉన్నటువంటి ముస్లిం సోదర సోదరీ మణులందరికీ న్యాయం జరుగుతుందన్నారు. రీజినల్ కన్వీనర్ కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ భారత దేశంలో ఉన్నటువంటి వారందరూ భారతీయులు కావున భారత దేశానికి ఇబ్బంది కలిగే అంశాల్లో భారతీయులు పాల్గొనాలని ఆయన తెలియజేశారు. మిట్టా పార్థసారధి మాట్లాడుతూ మన దేశంలో భిన్నత్వంలో ఏకత్వం ఉందని అన్నారు. వక్ఫ్ సవరణ చట్టానికి సంబంధించి జిల్లా కన్వీనర్ అరకట



వేముల హరి నారాయణ మాట్లాడుతూ హిందుస్థాన్ అని పిలవబడే మనమందరం కూడా హిందువులం పురాతన కాలం నుంచి మన సంస్కృతి సంప్రదాయాలను మనం పాటిస్తున్నామని, మన మధ్యలో చిచ్చు పెట్టడానికి పాకిస్తాన్ ఎంత ప్రయత్నించినా మన ఐకమత్యాన్ని ఎవరు చెడగొట్టలేరని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా కోశాధికారి సి వి జయలక్ష్మి జిల్లా ఉపాధ్యక్షులు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి పొద్దుటూరు పట్టణ కో కన్వీనర్ పర్లపాడు గౌరీ శంకర్ పట్టణ అధ్యక్షులు వంకధార నరేందర్ రావు ,పాలెం కిరణ్ కుమార్, సుధీర్ జిల్లా కార్యదర్శి అరకట వేముల పృథ్వినారాయణ మరియు బిజెపి కార్యకర్తలు నాయకులు ఏబీవీపీ ,విహెచ్పి, శివశక్తి, మైనార్టీ విభాగాలన్నీ పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీ పిలుస్తుంది

**ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుద**

**ప్రారంభం అయినా ఆన్లైన్లో దరఖాస్తుల**

**పదో తరగతి లో మార్కుల ఆధారంగా ఎంపి**

**ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 4 శాతం అదనంగా మార్కులు**

**జూన్ 5 న జాబితా విడుదల. జూన్ 11న కౌన్సెలింగ్.**

**జూన్ 30 నుండి తరగతులు.**



వేంపల్లి: ఏప్రిల్.:27(ప్రభాత వార్త)

రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీ (ఆర్జీయూకేటీ)లో 2025, 26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల కోసం ట్రిబ్యుల్ ఐటీ పిలుస్తుంది నోటిఫికేషన్ విడుదలైంది. ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ ఇంజినీరింగ్ ప్రోగ్రామ్ లో భాగంగా రాష్ట్రంలోని నాలుగు ట్రిపుల్ ఐటీల్లో ఒక్కో ట్రిపుల్ ఐటీకి 1000సీట్ల చొప్పున 4వేల సీట్లను ఆర్జీ యూకేటీ అధికారులు కేటాయించారు. అలాగే ఈబీసీ కోటా కింద ఒక్కో ట్రిబుల్ ఐటీకి 100సీట్ల చొప్పున 400 సీట్లను కేటాయించారు. 2024,25 విద్యా సంవత్సరంలో 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల చూపంతా ట్రిపుల్ ఐటీ వైపు మళ్లింది. ఈ నెల 24వ తేదీన నోటిఫికేషన్ విడుదల కాగా.. ఈ నెల 27వ తేదీ ఉదయం10 గంటల నుంచి ఆన్లైన్లో దరఖాస్తులను స్వీక రిస్తారు. మే 20 వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంది. ఎంపికైన అభ్యర్థుల జాబితా జూన్ 6న విడుదల చేస్తారు. జూన్ 11 నుంచి 17 వరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిర్వహిస్తారు. స్పెషల్ కేటగిరి (పీహెచ్ సి, క్యాప్,/ ఎన్ సిసి,/స్పోర్ట్సు/భారత్ స్కౌట్స్) కోటా అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ను మే 28 నుంచి 31వ తేదీ వరకు నూజివీడు ట్రిబుల్ ఐటీ లో నిర్వహిస్తారు. అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయిన అనంతరం జూలై మొదటి వారంలో తరగతులు ప్రారంభించే అవకాశం ఉంది. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అత్యున్నత సాంకేతిక విద్యను అందించేందుకు 2008లో అప్పటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇడుపులపాయ, నూజివీడు, తెలంగాణా రాష్ట్రంలోని బాసరలో ట్రిపుల్ ఐటీలను ఏర్పాటు చేశారు. ప్రారంభంలో ఒక్కోదానికి 2000 సీట్లను కేటాయించగా.. తర్వాత ప్రభుత్వాలు 2010లో ఒక ట్రిపుల్ ఐటీలో 1000సీట్లు ఉండేలా కుదించారు. 2014 రాష్ట్ర విభజన అనంతరం బాసర ట్రిపుల్ ఐటీ తెలంగాణాకు వెళ్లిపోవడంతో 2016లో ఏపీలో ఒంగోలు,శ్రీకాకుళంలో ట్రిపుల్ ఐటీలను ప్రారంబించారు. వీటిలో 26 జిల్లాల విద్యార్థులకు సమానంగా సీట్లు ఇవ్వాలని యూనివర్సిటీ అధికారులు నిర్ణయించారు. 4000 సీట్లలో ఓపెన్ కేటగిరిలో 600సీట్లను స్థానికేతరులు, తెలంగాణ ఎన్ఆర్ఐ, తదితరులకు కేటాయిస్తారు. మిగిలిన 3400 సీట్లను 26 జిల్లాల వారికి సమానంగా పంచుతారు. జిల్లాకు కేటాయించే సీట్ల ఆధారంగా మెరిట్ విద్యార్థులకు అవకాశం లభించనుంది. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదివిన విద్యార్థులకే ట్రిపులఐటీల్లో అధిక సీట్లు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన వారికే ఈ అవకాశం మెండుగా ఉన్నాయి. ..ఎంపిక ఇలా: ఎంపిక ప్రక్రియలో భాగంగా ఇద్దరు విద్యార్థులకు సమాన మార్కులు వస్తే తొలిత గణితం అనంతరం సైన్స్, జనరల్ సైన్స్ తదుపరి ఇం గ్లీషు, సోషల్ స్టడీస్, ఫస్ట్ లాంగ్వేజ్లో అధిక మార్కులు వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తారు. అప్పటికి సమానంగా వస్తే పుట్టిన తేదీ ప్రకారం అధిక వయస్సు ఉన్న వారిని హాల్ టికెట్ నెంబర్ నుంచి పొందిన అత్యల్ప సంఖ్య ఆధారంగా ఎంపిక చేస్తారు. ప్రారంభం అయినా ఆన్లైన్లో దరఖాస్తు: ట్రిపుల్ ఐటీలో చేరేందుకు ఆసక్తి ఉన్న విద్యార్థులు WWW.RGUKT. IN.AP వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలి. బీసీ, ఈడబ్ల్యూఎస్, ఓసీ విద్యార్థు లకు దరఖాస్తు రుసుము రూ.300లు కాగా.. ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులకు రూ.200లుగా నిర్ణయించారు.

**రిజర్వేషన్ ఇలా ఉంటుంది:** : ట్రిపుల్ ఐటీలో అడ్మిషన్లకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ ను పాటిస్తారు. రాష్ట్రంలోని అభ్యర్థులకు 85శాతం సీట్లు, మిగిలిన 15శాతం సీట్లు రాష్ట్ర పునర్విభజన చట్టం 2014 ప్రకారం రెండు తెలుగు రాష్ట్రాల్లోని విద్యార్థులకు కేటాయిస్తారు. అడ్మిషన్లలో ఖచ్చితంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్ను పాటిస్తారు. ఎస్సీ15 , అనగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆర్డినెన్స్2 ప్రకారం ఎస్సీ గ్రూపు1 కి 1 , గ్రూప్ 2 కి 6.5 , గ్రూప్ 3 కి 7.5 ప్రకారం సీట్లను భర్తీ చేస్తారు. మిగిలిన కేటగిరిలో ఎస్టీ6 , బీసీ(ఏ)7 , బీసీ(బి) 10 , బీసీ (సి)1 , బీసీ (డి)7 , బీసీ(ఈ)4 , దివ్యాంగులకు5 ప్రకారం సీట్లను భర్తీ చేస్తారు. ఆర్మీ ఉద్యోగుల పిల్లలు (సీఏపీ)2 , ఎన్ సిసి1 , స్పోర్ట్స్ 0.5 , భారత్ స్కౌట్స్ అఫ్ గైడ్స్ 0.5శాతం సీట్లు కేటాయిస్తారు. ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కేటగిరిలో బాలికలకు 33.1/3 శాతం సీట్లు కేటాయిస్తారు.

**నాలుగు యూనివర్సిటీ లో 4400 సీట్లు:** రాష్ట్రంలోని ఇడుపులపాయ, నూజివీడు, ఒంగోలు, శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీల్లో ఒక్కో క్యాంపస్ కు 1000 సీట్ల చొప్పున మొత్తం 4వేల సీట్లు ఉన్నాయి. అదేవిధంగా ఈబీసీ కోటా కింద ఒక్కో క్యాంపన్కు 100 సీట్ల చొప్పున 400సీట్లు ఉన్నాయి. వీటికి సంబంధించిన నోటిఫికే షన్ రాష్ట్ర ప్రభుత్వం గురువారం విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 202425 విద్యా సంవత్సరం లో జరిగిన 10వ తరగతి పరీక్షల్లో 6,14,459 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ఇందులో 4,98,585 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో బాలురు 2,45,307 మంది, బాలికలు 2,53,278 మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ ఏడాది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన వారి సంఖ్య అధికంగా ఉండడంతో గట్టి పోటీనే ఉంటుందని పలువురు భావిస్తున్నారు. సమానంగా సీట్లు కేటాయింపు: ఆర్జీయూకేటీ పరిధిలోని అన్ని ట్రిపులటీల్లో ఆయా జిల్లాల్లో సమానంగా సీట్లు కేటా యిస్తాం. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు 4శాతం, డిప్రివేషన్ స్కోరును జోడించి మెరిట్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి.

## లేబర్ కోడ్స్ రద్దు చేయాలని సిఐటియు డిమాండ్

రాజంపేట అర్బన్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త

కార్మికులను కట్టు బానిసలుగా మార్చే నాలుగు రకాల లేబర్ కోడ్స్ రద్దు చేయాలని పాత చట్టాలు అమలుచేయాలని సిఐటియు డిమాండ్ చేసింది. లేబర్ కోడ్ రద్దు డిమాండ్ చేస్తూ మే 20సమ్మె చేపడుతున్న సమ్మె జయప్రదం చేయాలని సి. రవికుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక యన్ జి ఓ హోయి లో సమ్మె బుక్ లెట్స్ విడుదల అనంతరం విలేకరుల తో మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నాడు కార్మికవర్గం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడి సాధించుకున్న కార్మికచట్టలను లేబర్ కోడ్ రూపం లో మార్చి యాజమాన్యాల లాభాలు కోసం దోపిడీ మర్నిత స్వేచ్చగా చేయడం కోసం తెచ్చారని తెలిపారు. సంఘం పెట్టుకునే స్వేచ్ఛ, సమ్మె చేసే హక్కు వేతనాలు సెలవులు అడగలేని స్థితిలోకి నెట్టాలని చూస్తే సహించేది లేదన్నారు. సామాజిక పింఛన్లు, ప్రసూతి సెలవులు, ఈయస్ ఐ, పి యఫ్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ గ్రాట్యూటీ ఉండవని కనుక పట్టణంలో ని కార్మికులు సమ్మె జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ నాయకులు రమణ, లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.



## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి..**

చిన్నమండెం, ఏప్రిల్ 27 ప్రభాత వార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించి పేదరికం లేని సమాజాన్ని నిర్మించేందుకు విశేష కృషి చేయడం జరుగుతుందని మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం చిన్నమండెం మండలం బోరెడ్డి గారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో పేదలకు సంక్షేమ పథకాలు అందక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిజమైన పేదలను గుర్తించి వారందరికీ సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. త్వరలో అర్హులకు నూతన పెన్షన్లు, ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందించే పథకాలను పేదలందరూ సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను మంత్రివర్యులు స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి అక్కడికక్కడే సమస్యలు పరిష్కరించడం జరిగింది. దీంతో బాధితులు మంత్రివర్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## న్యాయ వ్యవస్థలో మహిళా న్యాయమూర్తుల భాగస్వామ్యం పెరగాలి

**(అలాంటపుడే మహిళలకు సంబంధించిన కేసుల సత్వర పరిష్కారం సులభతరం-సుప్రీం కోర్టు తీర్పు)**

బద్వేలు లీగల్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :

న్యాయ వ్యవస్థలో మహిళా న్యాయమూర్తుల భాగస్వామ్యం పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అప్పుడే మహిళలకు సంబంధించిన వివిధ వ్యాజ్యాలు సత్వర పరిష్కారం మరింత సులభతరం అవుతుందని దేశ అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడుతూ న్యాయ స్థానాల్లో మహిళల ప్రాతినిథ్యం పెరిగితే స్త్రీ, పురుష సమానత్వ భావన విస్తృతమవుతుందని, అదే సమయంలో తీర్పుల్లో కూడా నాణ్యత మరింత మెరుగవుతుందని ధర్మాసనం పేర్కొనింది. వివరాలలోకి వెళితే... మధ్యప్రదేశ్‌లో పనితీరు సరిగా లేదనే నెపంతో ఇరువురు మహిళా న్యాయమూర్తులను విధుల నుండి తొలగించిన వ్యాజ్యములో సుప్రీం కోర్టు ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. మహిళా జడ్జీలను తొలగిస్తూ ఆ రాష్ట్ర హైకోర్టు జారీ చేసిన ఆదేశాలను సుప్రీం కోర్టు ధర్మాసనం రద్దు చేస్తూ వారిపై తీసుకున్న చర్యలు ఏకపక్షంగా చట్ట విరుద్ధంగా ఉన్నాయని ఆక్షేపిస్తూనే ఆ ఇద్దరు న్యాయమూర్తులను తిరిగి విధులలోకి తీసుకోవాలని ఆదేశించింది. గర్భస్రావమైన మహిళలు శారీరకంగా, మానసికంగా ఎదుర్కొనే సమస్యలు వారి పనితీరుపైన ప్రభావం చూపుతాయని, పనితీరుకు లింగ భేదానికి సంబంధం లేదని, మహిళల ప్రత్యేక సమస్యలను అర్థం చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ధర్మాసనం నొక్కి వక్కానిస్తూ మహిళా న్యాయమూర్తుల కష్టాలను హైకోర్టు అర్థం చేసుకోలేదని సుప్రీం కోర్టు ధర్మాసనం అభిప్రాయపడింది. విధుల నుండి తొలగింపునకు గురైన ఒక మహిళా జడ్జీ గర్భస్రావంతో ఇబ్బంది పడుతున్నారని, దాని వల్ల తీవ్రమైన శారీరక బాధ, మానసిక ఒత్తిడి కూడా ఉంటాయని సుప్రీం కోర్టు ధర్మాసనం పేర్కొంటూ అదే సమయంలో ఆమె సోదరునికి కూడా బ్లడ్ క్యాన్సర్ ఉన్నట్లు తేలిందని, అలాగే ఆమె కూడా కోవిడ్ బారిన పడ్డారని, ఇలాంటి సమస్యల నడుమ సదరు మహిళా న్యాయమూర్తి ఏక కాలంలో ఎంతో వేదనకు గురయ్యారని, ఇవన్నీ హైకోర్టు పరిగణన లోనికి తీసుకోకుండా ఆమెను విధులలో నుండి తొలగించడం సరి కాదని ధర్మాసనం తేల్చి చెప్పింది. కాగా సరితా చౌదరి, ప్రియా శర్మ, రచన, అతుల్కర్ జ్యోషి, అదితి కుమార్ శర్మ, సోనాక్షి జ్యోషి, జ్యోతి బర్డే అనే ఆరుగురు మహిళా జడ్జీల పనితీరు సక్రమంగా లేదని పేర్కొంటూ 2023వ సంవత్సరంలో మధ్యప్రదేశ్ ప్రభుత్వం వారిని విధుల నుండి తొలగించింది. అప్పట్లో ఈ వ్యాజ్యమును సుమోటాగా చేపట్టిన సుప్రీం కోర్టు ధర్మాసనం సూచనతో మధ్యప్రదేశ్ హైకోర్టు విస్తృత ధర్మాసనం పునర్విచారణ జరిపి నలుగురు మహిళా జడ్జీలను తిరిగి విధులలోకి తీసుకుంది. సరితా చౌదరి, అదితి కుమార్ శర్మ అనే ఇద్దరు మహిళా న్యాయమూర్తుల తొలగింపును సమర్థించింది. అయితే 2004వ సంవత్సరం ఫిబ్రవరి నెల 28వ తేదీన సుప్రీం కోర్టు ధర్మాసనం ఆ ఇద్దరు న్యాయమూర్తులను కూడా తిరిగి విధులలోకి తీసుకొనవలసినదిగా ఓ తీర్పును వెలువరించింది. (సరితా చౌదరి ఎదిరి హైకోర్టు ఆఫ్ మధ్యప్రదేశ్ మరియు మరొకరు)

## కందుల విద్యా సంస్థల కేజీపిజీసెట్2కే25కు విశేష స్పందన



కందుల గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ వారి ఆర్యంలో డిగ్రీ ఉత్తీర్ణులై పోస్ట్ గ్రాడ్యుయేట్ చేయాలనే ఆశావహులకు ఈ 26.04.2025 వ తేదీన శనివారం కేజీపిజీసెట్2కే25 నిర్వహించారు. ఉమ్మడి కడప మరియు చిత్తూరు జిల్లాల విద్యార్థులు హాజరు అయ్యారని కే.ఎస్.ఆర్.ఎం కాలేజ్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.నాగమణి తెలిపారు.ఈ కేజీపిజీసెట్2కే25 ను ఏపీ ప్రభుత్వం నిర్వహించే ఐసెట్ తరహాలో ఉన్నత ప్రమాణాలతో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పరీక్షలో టాప్ ర్యాంక్ సాధించిన విద్యార్థులకు ఉచిత అడ్మిషన్ కల్పిస్తామన్నారు. ఈ పరీక్ష రాయడం పట్ల విద్యార్థులకు రాబోయే ఐసెట్ 2025 పరీక్ష పట్ల మంచి అవగాహనతో పాటు, అనుభవం కలుగుతుందని కేజీపిజీ సెట్2K25 నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేజీపిజీసెట్ 2K25 నిర్వహించడం పట్ల కళాశాల యాజమాన్యానికి విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.విద్యార్థుల విశేష స్పందన సంధర్భంగా కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్రఓబుల్‌రెడ్డి (నాని) మాట్లాడుతూ విద్యార్థులు అధ్యాపక సిబ్బంది వారి మార్గదర్శకాలను, సలహాలను తీసుకుని ఉన్నత రంగాలలో స్థిరపడాలని, క్రమ శిక్షణ, కృషి పట్టుదలతో ఉంటే ఏదైన సాధించవచ్చునని, పటిష్ట ప్రణాళికతో లక్ష్యాన్ని చేరుకోవాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అండ్ ట్రెజరీ కందుల రాజేశ్వరీ, కేఎస్ఆర్ఎం మేనేజ్ మెంట్ స్టడీస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి నాగమణి, కెఎల్ఎం ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రత్నమ్మ, కెయస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టీఎన్ ప్రసాద్, సీనియర్ ట్రైనింగ్ అండ్‌ప్లేస్‌మెంట్ ఆఫీసర్ శ్రీ ఆర్. నాగరాజు, కార్య నిర్వాహక సిబ్బంది, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పహల్గాం ఉగ్రదాడి అమానుషం

**అఖిలపక్ష భేటీలో నేతలు**



రాజంపేట అర్బన్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త

దేశ సమైక్యతను మతసామరస్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత భారత దేశ పౌరులైన మనందరిపై ఉందని, అఖిలపక్ష సభ్యులు పేర్కొన్నారు.పహల్గాం ఉగ్రదాడి అమానుషం అని అఖిలపక్ష భేటీలో నేతలు అన్నారు.రాజంపేట అఖిల పక్ష సమావేశం ( బిజెపి, టిడిపి, వైసిపి, జనసేన, సిపిఐ, సిపియం) జరిగింది. ఈ నేపథ్యంలో ఈనెల 29వ తేదీన ఉదయం 10 గం.లకు ఆర్ బి బంగ్లాలో ఈ కార్యక్రమానికి సంబంధించి పోస్టర్లు విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. తదుపరి కార్యాచరణ మే మూడవ తేదీన రాజంపేట అఖిల పక్షం ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టాలని నిర్ణయించారు. దేశ సమైక్యత మతసామరస్యత ర్యాలీని చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ ర్యాలి రాజంపేట పట్టణం ఆర్‌బి బంగ్లా నుండి పాత బస్టాండ్ సర్కిల్ వరకు జరుగుతుందన్నరు. రాజంపేట ప్రజాసంఘాలు, మేధావులు, మహిళలు, యువత, పార్టీలకు అతీతంగా ఈ కార్యక్రమాన్ని జయప్రదంచేసి దేశభక్తిని చాటుకోవాలని అఖిలపక్షం సభ్యులు పిలుపునిచ్చారు.

## చలివేంద్రం ప్రారంభం

పెండ్లిమర్రి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:

పెండ్లిమర్రిలో ఆదివారం చలివేంద్రాన్ని ఎస్పీ ఆదేశాల మేరకు సీఐ చల్లని దొర, ఎస్సై మధుసూదన్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న ఎండ తీవ్రతతో పాదాచారులు, వాహనదారుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ప్రారంభించడం జరిగిందన్నారు. మంచినీటిని వృథా చేయకుండా ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

